# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 10, జనవరి 2023 | 16 పేజీలు






## అర్జిదారుల సమస్యలను పరిష్కరించాలి



**జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**

సూర్యాపేట, జనవరి 09, ప్రభాతవార్త: ప్రజలు అందజేసిన అర్జిలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తెలియజేశారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టరు

2లో...

# వణికిస్తున్న.. చలి



2 లో..

### ఒక్కసారిగా తగ్గిన ఉష్ణోగ్రతలు
### మంచు తీవ్రతతో రాకపోకలకు ఇబ్బంది

నడిగూడెం, ప్రభాతవార్త

మరో మూడు, నాలుగు రోజుల పాటు చలి తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొనడంతో జనం ఆందోళన చెందుతున్నారు. సంక్రాంతి ముందు చంకలెత్తలేనంత చలి ఉంటుందని సామెత ఉంది. సదరు సామెత ప్రస్తుతం రుజువు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. సాయంత్రం కాగానే స్వెట్టర్లు, కుళాయిలను ధరిస్తున్నారు. ఉదయం కూడా వాటిని వేసుకునే పనుల్లో నిమగ్నం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రి వేళల్లో ఇళ్లల్లో ఫ్యాన్లు కూడా వేసుకోవడం లేదు. రెండు, మూడు దుప్పట్లు కలిపి కప్పుకుని పడుకుంటున్నారు. దీనిని బట్టి చూస్తే చలి తీవ్రత ఎంతగా ఉందో అర్థమవుతుంది. ముఖ్యంగా పూరి గుడిసెలు, రేకుల ఇళ్లల్లో ఉండే వారు చలితో గజగజ వణుకుతున్నారు. వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. చలికి తోడు మంచు కూడా కురుస్తుంది. మంచు పడుతున్న సమయంలో రహదారులపై ప్రయాణించలేని పరిస్థితి ఏర్పడింది.

**రోజు రోజుకూ చలి తీవ్రత పెరుగుతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. గత మూడు రోజులుగా ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి తగ్గాయి. రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోవడంతో జనం గజగజ వణుకుతున్నారు. సాయంత్రం 5 గంటలు కాగానే చలి ప్రారంభమవుతుంది. ఉదయం 10-11 గంటల వరకు చలి తీవ్రత తగ్గడం లేదు. వివిధ పనులకు వెళ్లే వారు నానా అవస్థలు పడుతున్నారు. ద్విచక్రవాహనాలపై వెళ్లాలంటే మరింత ఇబ్బందికరంగా తయారైంది. ఉదయం 10 గంటల తరువాతే వాహనాలపై వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం 7-8 గంటలు కాగానే ఇంటి ముఖం పడుతున్నారు.**



## ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను పరిష్కరించాలి

భువనగిరి టౌన్, జనవరి 09 ప్రభాతవార్త : ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 38 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. వీటిలో రెవెన్యూ 28, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, జిల్లా పంచాయతీ అధికారి 3, విద్యుత్ శాఖ, యాదగిరిగుట్ట మున్సిపాలిటి, చౌటుప్పల్ ఎంపిడిఓ కార్యాలయం, జిల్లా విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.వి భూపాల్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వచారి పాల్గొన్నారు.

# కొత్త పట్టాదారులకు నిరాశే!

చిట్యాల రూరల్, ప్రభాతవార్త : గత వానాకాలంలో పంటలు సాగు చేసిన తరువాత మండల వ్యాప్తంగా వ్యవసాయ భూములు అమ్మకం, కొనుగోలు చేసిన వారు, గతంలో దరఖాస్తు చేసుకోని వారికి, కొత్తగా పట్టాదార్ పాసుస్తకాలు పొందిన రైతులకు పెట్టుబడి సాయం అందడం లేదు. భూమి హక్కులు మారడం, వారసత్వంగా పట్టా మరొకరి పేరు మీదకు వచ్చిన చోట రైతుబంధు పంపిణీపై స్పష్టత కొరవడింది. పాస్‌పుస్తకాలు పొందిన రైతుల నుంచి క్షేత్రస్థాయి వ్యవసాయాధికారులు దరఖాస్తులు తీసుకుంటున్నారు. అనంతరం పోర్టల్‌లో వీరి వివరాలు నమోదు చేయాల్సి ఉండగా పోర్టల్ తెరుచుకోక నమోదు ప్రక్రియలో జాప్యం జరుగుతుండడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.

**రైతుబంధు పోర్టల్ తెరుచుకోక అందని పెట్టుబడి సాయం**

**మండలంలో 1602 మంది ఎదురుచూపులు**



4 లో..

## బాల కార్మికులను పనిలో నియమించవద్దు

**అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా**



16లో...



## ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలి

**డిఈఓ**

నార్కట్‌పల్లి, జనవరి 9 ప్రభాతవార్త

పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పూర్తిగా సన్నద్ధం కావాలని, పాఠశాలలో విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

2లో...

# వణికిస్తున్న చలి

(మొదటి పేజీ తరువాయి..)

చలి తీవ్రమవడంతో ప్రతి ఒక్కరూ రెండు పూటలా వేడి నీళ్లతో స్నానాలు చేస్తున్నారు. దీంతో మూలనున్న హీటర్లను బయటకు తీసి వాడు తున్నారు. వేడి నీళ్లతో స్నానం చేస్తుండడంతో గ్యాస్ వినియోగం కూడా పెరిగింది. ఇళ్లల్లో బిందెల్లో పోసిన తాగు నీరు సైతం ఒక్కసారిగా చల్లబ డుతుంది. ఇళ్లల్లో నీరు కూడా నిల్వ ఉంచకుండా ఎప్పటి నీరు అప్పుడు వాడుకుంటున్నారు. నీరు నిల్వ ఉ ండడంతో చల్లబడుతున్నాయి. జలుబు, దగ్గు వస్తున్న నేపథ్యంలో చల్లటి నీళ్ల తాగలేకపోతున్నారు. నీళ్లను వేడి చేసి వడబోసుకుని తాగుతున్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో మరికొద్ది రోజుల పాటు చలి తీవ్రత ఉండనున్న నేపథ్యంలో ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఉత్తరాది రాష్ట్రాల్లో సైతం చలి తీవ్రత పెరగడంతో ఆ ప్రభావం కూడా పలు దక్షిణాది రాష్ట్రాలపై పడుతుందని పలువురు పేర్కొంటున్నారు. చలి తీవ్రతకు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, ఢిల్లీ రాష్ట్రాల్లో విద్యా సంస్థలకు ఈ నెల 15 వరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సెలవులు ప్రకటించాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ నెల 13 నుండి 17 వరకు ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది.దీంతో కొంత మేరకు విద్యార్థులు చలి నుండి ఉపశమనం పొందనున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒక వైపు చలి తీవ్రత మరో వైపు మంచు కారణంగా జన జీవనం ఇబ్బందిగా మారింది. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి.

# ప్రజావాణి సమస్యలపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:* ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యలు ధరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలానికి సంబంధించి వచ్చిన సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లను, ఎంపీడీవోలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన ధరఖాస్తుల స్వభావంపై తనకు నివేదిక అందజేయాలని కోరారు. చుంచుపల్లి మండలం బాదావత్ తండా నుంచి హరిలాల్ దంపతులు, మణుగూరు మండలం సమితి సింగారం నుంచి ఇమాం, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషాలు తమ ధరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల జేఎల్ ఉద్యోగాల నియామకంపై విచారణ జరిపించాలి

**-ఒక ప్రధాన అధికారి కేంద్రంగా లక్షలాది రూపాయలు అవినీతి జరిగినట్లు ఆరోపణలు**

**-బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్**



*భద్రాచలం, ప్రభాతవార్త :* భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కేంద్రంగా ఉమ్మడి జిల్లాలో గిరిజన సంక్షేమ గురుకుల అప్‌గ్రేడ్ చెందిన జూనియర్ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన జూనియర్ లెక్చరర్ల నియామకాల్లో భారీ అవినీతి జరిగిందని, దీనిపై ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపించాలని సోమవారం స్థానిక హరిత హోటల్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం ఐటిడిఏ నుండి 21.09.2022న గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో తాత్కాలిక ప్రాదిపదికన జూనియర్ లెక్చరర్ల నియామకం కొరకు ప్రతికా ముఖంగా ప్రకటన ఇవ్వడం జరిగింది. ఈ ప్రకటన నందు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అర్హత కలిగిన అభ్యర్థులను 42 ఉద్యోగాలకు గిరిజన అభ్యర్థులను ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆహ్వానించారు. కానీ 42 పోస్టులకు గాను 40 పోస్టులను మాత్రమే నియామకం జరిగింది. ఎటువంటి ప్రకటన లేకుండా మరొక 12 ఉద్యోగాలను నియమించడం జరిగిందని, ఇట్టి నియామకాలపై అనేక అనుమానాలు రేకెత్తిస్తుందని అన్నారు. ప్రకటనలలో లేని ప్రదేశాలలో అనేక మంది నిరుద్యోగ గిరిజన యువత అన్ని అర్హతలు ఉండి ఉద్యోగం పొందలేకపోయామని, ఈ నియామకాలు పూర్తిగా అవినీతిమయమని అభ్యర్థులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలియజేశారు. ఈ నియామకాలపై ఉన్నతస్థాయి అధికారులతో పూర్తి విచారణ జరిపిస్తే ఐటిడిఏ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రధాన అధికారి అవినీతి బయట పడుతుందని అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని యెర్రా కామేష్ కోరారు.

**-జూనియర్ లెక్చరర్ల నియామకాల ఆరోపణలపై భద్రాచలం ఐటిడిఏ ఏపీవోను ప్రభాతవార్త వివరణ కోరగా**

భద్రాచలం ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా నియామకాలు పూర్తి పారదర్శకంగా జరిగాయని, ఇట్టి నియామకాల్లో ఎటువంటి అవినీతికి తావు లేదని అన్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు నిరూపించుకుని ఈ 12 ప్రదేశాలలో నియామకాల్లో చేరారని తెలియజేశారు. ఎటువంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:* ఈ నెల 12వ తేదీన నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి వస్తున్నందు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టిటన అనుదీప్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని అన్ని శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యాలయం ప్రారంభోత్సవంలో అధికారులకు కేటాయించిన విధులనరు అంకితభావంతో నిర్వహించాలని చెప్పారు. ఆహ్లాదకర వాతావరణంలో నిర్మించిన నూతన కలెక్టరేట్‌లోకి అన్నిశాఖల కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యాలయాలను పరిశుభ్ర పరిచి అందంగా అలంకరించాలని, మంగళవారం సాయంత్రం వరకు అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేయాలని సంసిద్ధంగా ఉండాలని అన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, డీసీవో వెంకటేశ్వర్లు, ఉద్యాన అధికారి మరియన్న, ఆర్‌ఐవో సులోచనారాణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, పశుసంవర్ధక అధికారి పురందర్‌లు పాల్గొన్నారు.

# అర్జిదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ విజ్ఞప్తులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన 32 దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలను సాధించే విధంగా కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి అన్నారు.సోమవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి సాయంకాలపు ప్రత్యేక తరగతులను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు.రాబోవు పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, తరగతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నాం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం ప్రభాతవార్త:* గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు అందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రు అన్నారు. సోమవారం తన ఛాంబర్లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్‌కు వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు తప్పనిసరిగా అందేలా ప్రత్యే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పోడు భూముల సమస్యలు, రైతుబంధు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, జీవనోపాధి పెంపొందించుట కొరకు స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన రునాల కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంట్ మోటర్లు, బోరు బావులు, మత్స్యకారుల సొసైటీల కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోలేని నిరుపేదలైన గిరిజనులు వైద్య ఖర్చుల కొరకు, అలాగే జీవనోపాధి చేసుకొని చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, ఇతర సంక్షేమ పథకాలు కొరకు అర్జీలు సమర్పించుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లలో నమోదు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఐటిడిఏ ద్వారా విడుదలవుతున్న సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డీఎం జీసీసీ విజయ్‌కుమార్, ఎస్ఓ సురేష్‌బాబు, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సోమవారం భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# ప్రజా ఉద్యమాల్లో కాంతారెడ్డిది పెద్దన్న పాత్ర

మునగాల, జనవరి 09 (ప్రభాతవార్త)

మునగాల పరగణాలో ప్రజా ఉద్యమాల్లో సీపీఎం సీనియర్ నాయకులు ఉప్పుల కాంతారెడ్డి పెద్దన్న పాత్ర పోషించారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు ఉప్పుల కాంతారెడ్డి పార్థీవదేహాన్ని ఆయన సందరి ్శంచి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అంతిమ యాత్రలో ఆయన మాట్లాడుతూ మునగాల పరగణాలో అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి పాలకపక్ష అరాచకాలకు ఎదురొడ్డి లాఠీదెబ్బలు, కేసులు, నిర్బంధాలు ఎదురైనా ఎర్ర జెండా నీడన పేద ప్రజలకు అండగా నిలబడ్డాడన్నారు. ఈ ప్రాంతంలో ఎర్ర జెండా విస్తరణ కోసం కృషి చేశారని, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూనే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ



మండలానికి విద్యుత్, లిఫ్టులు సాధించడంలో ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రజా ఉద్యమ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన కృషి ఈ ప్రాంతంలో సీపీఎం పార్టీ ఎదుగుదలకు సహాయపడిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సీపీఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు, సుధాకర్ రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, గన్నా చంద్రశేఖర్, కొలిశెట్టి యాదగిరిరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, ముల్కలపల్లి రాములు, పారేపల్లి శేఖర్‌రావు, జుట్టుకొండ బసవయ్య, మేదరమెట్ల వెంకటేశ్వ రరావు, కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, నల్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహా ఒడ్డి, మల్లు నాగార్జున రెడ్డిలు ఆయన భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

అనంతగిరి, జనవరి 09 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సోమవారం గునుకుల స్వరూపా వెంకటరెడ్డి, గోపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, యువత క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామంలో యువతీ యువకులు ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగాల్లో రాణించి ఆర్థికంగా స్థిరపడి కుటుంబానికి అండగా నిలబడాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# సావిత్రిభాయి పూలే అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నడిగూడెం, జనవరి 09 (ప్రభాతవార్త)

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో భౌతికశాస్త్రం ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎస్. రజిని సావిత్రిభాయి పూలే అవార్డుకు ఎంపికైంది. సోమవారం పాఠశాలలో ఆమెను ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ సిహెచ్. ధన విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ రవికృష్ణ, రేణుక, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, జూనియర్ లెక్చరర్ ఎ. వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ ధనవిజయలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే బాలికా, మహిళా భివృద్ధికి ఎంతగానో కృషి చేసిందన్నారు. రజినికి అవార్డు రావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమన్నారు. మరిన్ని అవార్డులు పొందాలని ఆకాం క్షించారు. సన్మాన గ్రహీత రజిని మాట్లాడుతూ తనను ఘనంగా సన్మా



నించడం సంతోషంగా ఉందన్నారు. అందరి సహకారంతో విద్యార్థుల అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

మునగాల, జనవరి 09 (ప్రభాతవార్త)



మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోల ఉపేందర్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండ్ల కోటయ్య, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా, మండల నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, మండల అధ్యక్షుడు నాగుశంకర్, వేనేపల్లి వీరబాబు, గంధం సైదులు, గట్టు ఉపేందర్‌రావు, కోల ఆంజనేయులు, దలవాయి సందీప్, సతీష్, గంధం రాము, గట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ నాయకుల అరెస్టు


నడిగూడెం, జనవరి 09 (ప్రభాతవార్త)



పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన అవకతవకలను అరికట్టి పాత పద్ధతిలోనే రిక్రూట్‌మెంట్ కొనసాగించాలని ఛలో ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన డివైఎఫ్ఐ నాయకులను సోమవారం స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ అవకతవకలను అరికట్టాలని ఆందోళన చేపడుతుంటే అక్రమ అరెస్టులకు పాల్పడడం సరైంది కాదన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో పోలీస్ రిక్రూట్‌మెంట్ పారదర్శకత చేపట్టకపోవడం సరైంది కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవివేక ధోరణులను అవలంబిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, అంజయ్య, రాంబాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సైదానాయక్ సేవలు అభినందనీయం

కోదాడ రూరల్, జనవరి 09 (ప్రభాతవార్త)



గిరిజనుల అభ్యున్నతికై సమాజాన్ని తన వంతుగా చైతన్యపరిచేందుకు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ సైదా నాయక్ చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మాజీ సర్పంచ్ పార సీతయ్య మిత్రమండలి ఆధ్వర్యంలో సైదానాయక్‌ను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ ప్రాంతం నుండి విద్యా, విజ్ఞానం, సామాజిక సేవా కార్యక్రమాల్లో సుదీర్ఘ కాలం పాటు సేవలందిస్తూ మానవతను చాటుకుని స్ఫూర్తి దాయకంగా నిలిచినందుకు గాను మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు న్యూఢిల్లీ వారిచే డాక్టరేట్ పొందడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఉత్తమమైన సేవలు అందించడం ద్వారానే సమాజంలో గుర్తింపు వస్తుందని, సైదా నాయక్ రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి మరిన్ని అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ట్రాఫిక్ ఎస్ఐగా రాంబాబు బాధ్యతల స్వీకరణ

కోదాడ టౌన్, జనవరి 09 (ప్రభాతవార్త)



కోదాడ ట్రాఫిక్ ఎస్ఐగా సురభి రాంబాబుగౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణం లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. వాహనదారులంతా విధిగా లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేటప్పుడు సీటు బెల్టు విధిగా ధరించి ప్రమాదాలను సురక్షితంగా బయటపడాలన్నారు. మద్యం సేవించి, నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# బడి బయట విద్యార్థుల సర్వే

నడిగూడెం, జనవరి 09 (ప్రభాతవార్త)

మండలంలోని కరివిరాల, చెన్నకేశవాపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, రత్నవరం గ్రామాల్లో సోమవారం బడి బయట విద్యార్థుల సమగ్ర సర్వే నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి సర్వే చేశారు. పనులకు పంపకుండా విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలని సిఆర్‌పిలు సూచించారు. ఈ నెల 18 వరకు సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, ప్రధానోపాధ్యాయుడు భద్రారెడ్డి, సిఆర్‌పిలు నందిగామ రామారావు, రాజుల గురుస్వామి, బందారపు గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జనావాసాల మధ్య సెల్‌టవర్ నిర్మించవద్దని వినతి

కోదాడ టౌన్, జనవరి 09 (ప్రభాతవార్త)

జనావాసాల మధ్య సెల్‌టవర్ నిర్మించవద్దని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని కట్టకొమ్ముగూడెం రోడ్డు, శ్రీనివాస్‌నగర్‌ల కాలనీవాసులు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనావాసాల మధ్య సెల్‌టవర్ నిర్మించడంతో రేడియేషన్ ప్రభావం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. సెల్‌టవర్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల లక్ష్మయ్య, బత్తిని సైదారావు, చంద్రశేఖర్, ఖరీం, రాజేష్, సత్యనారాయణ, రామారావు, భద్రయ్య, సుష్మ, నాగజ్యోతి, శృతి, నాగశ్రీ, పద్మ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు రాక... కొత్త పట్టాదారులకు నిరాశే ఇక

## - రైతుబంధు పోర్టల్ తెరుచుకోక అందని పెట్టుబడి సాయం-మండలంలో 1602 మంది ఎదురుచూపులు

*చిట్యాల రూరల్, జనవరి 09 ప్రభాతవార్త*

గత వానాకాలంలో పంటలు సాగు చేసిన తరువాత రైతులు మండల వ్యాప్తంగా వ్యవసాయ భూములు అమ్మకం, కొనుగోలు చేసిన వారు, గతంలో ధరఖాస్తు చేసుకోని వారికి, కొత్తగా పట్టాదార్ పాసుస్తకాలు పొందిన రైతులకు పెట్టుబడి సాయం అందడం లేదు. భూమి హక్కులు మారడం, వారసత్వంగా పట్టా మరొకరి పేరు మీదకు వచ్చిన చోట రైతుబంధు పంపిణీపై స్పష్టత కొరవడింది. పాస్‌పుస్తకాలు పొందిన రైతుల నుండి క్షేత్రస్థాయి వ్యవసాయాధికారులు ధరఖాస్తులు తీసుకుంటున్నారు. అనంతరం పోర్టల్‌లో వీరి వివరాలు నమోదు చేయాల్సి ఉండగా పోర్టల్ తెరుచుకోక నమోదు ప్రక్రియలో జాప్యం జరుగుతుండడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు.

పోర్టల్ నిబంధనలు... తెరుచుకోక ఇబ్బందులు

పెట్టుబడి సాయం పంపిణీకి ప్రభుత్వం ప్రత్యేకంగా రైతుబంధు పోర్టల్‌ను రూపొందించింది. గతంలో రెవిన్యూ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో నేరుగా రైతుల వివరాలు నమోదు చేసి వాటి ఆధారంగా బ్యాంకు ఖాతాల్లో రైతుబంధు పంట పెట్టుబడి సాయాన్ని జమ చేసేవారు. కానీ గత సంవత్సరం నుండి కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన వారి వివరాలను ఏఈవోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ట్యాబ్‌లలో నమోదు చేస్తున్నారు. పెట్టుబడి సాయం చేసే పంపిణీ చేయడానికిఒ సుమారు 15 రోజుల ముందు వరకు కొత్తగా యాజమాన్య హక్కులు పొందిన రైతుల వివరాలను వీరే నమోదు చేసేవారు. ప్రస్తుతం అలా చేయడానికి వీల్లేకుండా సైట్ తెరుచుకోకుండా ప్రభుత్వం నిబంధనలు విధించింది. దీంతో హక్కుల మార్పిడి వివరాలు సవరణలు, మార్పులు, చేర్పులు చేసేందుకు అవకాశం లేకుండా చేయడంతో రైతులకు నిరాశే మిగిలింది.

2022 డిసెంబర్ 28 నుండి ఎకరం విస్తీర్ణంతో మొదలై రోజుకు ఎకరం చొప్పున పెంచుతూ రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని జమ చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కొత్తగా హక్కులు పొందిన వారి నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నప్పటికీ పోర్టల్ తెరుచుకోకపోవడం వల్లే వివరాలు నమోదు చేయడం లేదని ఏఈవోలు చెబుతున్నారు. ఇప్పటికే ఎకరం, రెండు, మూడు ఎకరాలున్న వారికి జమ చేయగా కొత్త పట్టాదారులకు ఎప్పుడు పంపిణీ చేస్తారన్న దానిపై స్పష్టటత లేదు ఈ విషయమై సంబంధిత అధికారులను చరవాణిలో వివరణ కోరగా ప్రస్తుతం పోర్టల్ ప్రక్రియ నిలిచిపోయిందని, సైట్ తెరుచుకోగానే వెంటనే వివరాలను నమోదు చేస్తామని తెలిపారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి మండల కమిటీ



*మద్దిరాల, జనవరి 09, ప్రభాతవార్త:*

గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు చామకూరి మల్లయ్యగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గౌడ్ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యెలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ ఆదేశానుసారం మండల కమిటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల పెన్షన్ 3016 చేయాలని, గౌడ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు చౌగాని శ్రీనివాస్‌గౌడ్, అధికార ప్రతినిధి చౌగాని వెంకటేశ్వర్లుగౌడ్‌లు నూతన అద్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సున్నపు జలందర్‌గౌడ్ ఉపాధ్యక్షులు తండు మహేష్, తుంగతుర్తి డివిజన్ ప్రధాన కార్యదర్శి గునగంటి శ్రీనివాస్‌గౌడ్, మద్దిరాల మండల గౌడ పెద్దలు జక్కి మహేష్‌గౌడ్, చామకూరి శ్రీనివాస్‌గౌడ్, వర్దెల్లి వెంకన్నగౌడ్, మల్లారపు కృష్ణగౌడ్, దండేంపల్లి ఉమేష్‌గౌడ్, నల్లమస మహేష్‌గౌడ్, జక్కి కోటేష్‌గౌడ్, చామకూరి కరుణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## . శానిటైజర్ ఫ్యాడ్స్ పంపిణీ



*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

తుర్కపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో సోమవారం హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హిమజారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినులకు సానిటైజర్ ప్యాడ్స్‌ను కొండాపూర్ మాజీ సర్పంచ్ గోనె స్వరూప కృష్ణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. మహిళలు ఎలాంటి ఇబ్బందులు అయినా ఎదుర్కొని వాటిని అధిగమించడానికి సామాన్యమైన విషయం కాదని, పరిశుభ్రంగా ఉండటానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్దేశ్యంతో ఇన్ఫెక్షన్ సోకే అవకాశాలు ఉంటాయని, వాటిని అధిగమించాలంటే సానిటైజర్ ప్యాడ్‌ను వాడితే సమస్యలు ఉండవని సూచించారు. ఈ కార్యక్రమలో రాజురెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరుమర్తి సమక్షంలో పలువురికి చేరిక

*కట్టంగూర్, జనవరి 9 ప్రభాతవార్త*



శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సమక్షంలో ఆదివారం మండలంలోని పరడ గ్రామానికి చెందిన పలువురు యువజన సంఘాల నాయకులు, యువకులు పెద్దఎత్తున చేరారు. వారందరికి ఎమ్మెల్యే ‌ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పరడ గౌడ యువజన సంఘం అధ్యక్షులు దండెంపల్లి సైదులు, కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులు దండెంపలి వంశీ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం, సరైన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, మాజీ ఎంపిటిసి మంగదుడ్ల వెంకన్న, సాగర్ల శేఖర్, శంకర్, శివకుమార్, కొండ వెంకన్న, బద్దం దుర్గాప్రసాద్, శ్రావణ్, అశోక్, రాంరెడ్డి, బద్దం రాములు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిఓల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా ఫర్వేజ్



*కట్టంగూర్, జనవరి 9 ప్రభాతవార్త*

మండల పంచాయతీ అధికారుల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల ఎంపిఓగా పనిచేస్తున్న మహ్మద్ అథర్ ఫర్వేజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో జరిగిన రాష్ట్రకార్యవర్గసమావేశంలో రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షులుగా శషంజన్‌స్వామి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా రఘుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అథర్‌ఫర్వేజ్, కోశాధికారిగా రవీందర్‌రెడ్డిలతోపాటు ఇతర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఫర్వేజ్ మాట్లాడుతూ పంచాయతీ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, తన నియామకానికి కృషి చేసిన పంచాయతీ అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల కార్యక్రమానికి తెలంగాణలోని వివిధ జిల్లాల బాధ్యులు పాల్గొన్నారు.

## నేడు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల ఎంపిక కోసం రెండవ గ్రామసభ

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

తుర్కపల్లి మండల కేంద్రంలోని నిర్మించిన రెండు పడకల ఇండ్లు (40) వాటి ఎంపిక కోసం నేడు మండల కేంద్రంలో గల జే.ఎం.ఫంక్షన్‌హాల్‌లో రెండవ గ్రామసభను నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బ్రహ్మయ్య సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు, ఉదయం 10.30 నిమిషాలకు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి



*చిట్యాల రూరల్, జనవరి 09 ప్రభాతవార్త*

పల్లెల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని చిట్యాల మున్సిపాలిటీ కౌన్సిలర్, బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ అన్నారు. మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ఆ గ్రామ క్రికెట్ అసోసియేషన్ సభ్యులకు క్రికెట్ క్రీడా సామాగ్రిని ఆయన సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. క్రీడలతోనే మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షుడు గంజి గోవర్ధన్, బిజెపి నాయకులు ఇమ్మడి విజయ్, రావుల వెంకన్న, అసోసియేషన్ సభ్యులు గరిషె చిట్టిబాబు, చెరుకు రామలింగం, నమ్ముల అనిల్, నార్సింగ్ రాజు, కోయగూర మహేష్, బొడిగె మహేష్, చెరుకు వెంకటేష్, చెరుకు సిద్దు, అఖిల్, సునీల్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఎస్పీ



*నూతనకల్, జనవరి 09, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌ను సూర్యాపేట జిల్లా డిఎస్పీ నాగభూషణ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట తుంగతుర్తి సీఐ నాగార్జునగౌడ్, స్థానిక ఎస్ఐ వైప్రసాద్, మద్దిరాల ఎస్ఐ వెంకన్న, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల అరెస్ట్ అప్రజ్వామికం

*అర్వపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:*



ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించకుండా విద్యార్థుల నాయకులను అరెస్ట్ చేయడం అప్రజావికమని పిడిఎస్‌యు జిల్లా అద్యక్షులు పోలేబోయిన కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో పీడీఎస్‌యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్‌ని ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను, అలసత్వాన్ని ప్రశ్నించే పోరాడే హక్కు దేశ ప్రజలకు, సంఘాల నాయకులకు ఉంటుందన్నారు. ప్రజాస్వామ్య భావాలను పునరుద్దరించడానికి అన్ని సంఘాలు ఐక్యంగా పోరాడాలి అని అన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట మండల కార్యవర్గం

*నూతనకల్, జనవరి 09, ప్రభాతవార్త:*



గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టె విజయకుమార్‌గౌడ్ ఆదేశానుసారం ఆ సంఘం మండల అద్యక్షునిగా పులుసు లింగమల్లయ్యను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు చిత్తలూరి నారాయణగౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామంలో నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య గౌడ్ ఉపాధ్యక్షులు చవుగాని శ్రీనివాస్‌గౌడ్ చవ్వగాని వెంకటేశ్వర్లు తుంగతుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు తండు మహేష్‌గౌడ్ గుణగంటి శ్రీనివాస్‌గౌడ్ సున్నపు జలందర్, పులుసు వెంకన్న, అనంతుల రాఘవులు, ఎల్లయ్య, పులుసు రవిగౌడ్, సత్తయ్యగౌడ్, పెద్దలు తదితరులు ఉన్నారు

# యువజనోత్సవాల శిబిరానికి సిద్ధార్థకాలేజ్ విద్యార్థి ఎంపిక



నల్లగొండఅర్బన్,9జనవరి,ప్రభాతవార్త: భారత యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో ఈ నెల 10నుండి జరిగే ఎన్ఎస్ఎస్ జాతీయ యువజన ఉత్సవాల శిబిరానికి ఎంజి యూనివర్సిటీలో జనవరి 2న వాలంటీర్ల ఎంపిక నిర్వహించగా నల్లగొండ పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ పిజి కళాశాలలో బికాం మొదటి సంవత్సరం చదువుతున్న ప్రసాద్ అర్హత సాధించారు. ఇతను జాతీయ యువజనోత్సవాలలో తన ప్రతిభ చాటనున్నాడు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నరేష్, శ్రావణి, కళాశాల సిబ్బంది జుబేర్, కొండ కృష్ణయ్య, శేఖర్, తిరుమలేష్, నాదగరాజు, ఖాన్, బద్రినందీప్, అస్మా, రమ్య, చందన, మౌనిక, సరిత, సుకన్య, సంధ్యారాణి, కళాశాల విద్యార్థులు ఈసందర్భంగా ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

## కళ్యాణమంటప నిర్మాణానికి విరాళం అందజేస్తా

చండూరురూరల్,9జనవరి,ప్రభాతవార్త:



చండూరు మండలం తుమ్మలపెల్లి గ్రామంలోని సుప్రసిద్ధ దేవాలయం రామలింగేశ్వరస్వామి కళ్యాణ మంటపం ఫ్లోరింగ్ పనులకు అయ్యే ఖర్చు సుమారు 2లక్షల రూపాయలు విరాళం అందజేస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కురుపాటి రాములమ్మ సైదులు, దేవాలయ కమిటీ చైర్మన్ గజ్జెల కృష్ణారెడ్డి, కురుపాటి వెంకటేశ్వర్లు, ఈసం రవి, ఈసం అశోక్, తీగల వెంకన్న, భూతరాజు సైదులు, కాశమళ్ల శ్రీనివాస్‌రావు, దాసరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బంగారికుంట తండాలో రైతులకు అవగాహన



అడవిదేవులపల్లి,9జనవరి,ప్రభాతవార్త: మండల పరిధిఓలని బంగారికుంట తండా గ్రామ పంచాయితీలో సోమవారం బాస్వరం కరిగించే బ్యాక్టీరియా ఉపయోగాలు ,వాటి వాడకంపై ఏఈవో రావుల నరేష్ అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత నేలల్లో బాస్వరం నిల్వలు చాలా ఉన్నాయని, బాస్వరం కరిగించే బ్యాక్టీరియా వాడకంవల్ల భూమిలోని బాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందజేస్తుందన్నారు. ఈ బ్యాక్టీరియాను ఉపయోగించడంవల్ల ఎరువులపై పెట్టే ఖర్చు తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర సుజాత, మాజీ సర్పంచ్ కుర్రా శ్రీను, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

అడవిదేవులపల్లి,9జనవరి,ప్రభాతవార్త:



ఉల్సాయిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో ఇందిరానగర్ తండా ,ఉల్సాయిపాలెం గ్రామంలో 145 సర్వేనెంబర్‌లో ఉన్న రైతులు శనివారం స్వచ్ఛందంగా విడ్చేసి ప్రభుత్వ భూమి 145సర్వేలో ఉన్నటువంటి భూమి సేద్యం చేసుకుంటున్న రైతుల భూమిని పట్టాచేసుకోవడానికి అర్హత కలిగించినద ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, శాసనసభ్యులు నల్లమోతు బాస్కర్‌రావులకు కృతజ్ఞతగా వారి చిత్రపటానికి ఎంపిపి బాలాజి నాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ధనావత్ బాలాజి నాయక్; ఉప సర్పంచ్ స్వామి నాయక్, వడిత్యశివ నాయక్; వార్డు మెంబర్లు హుస్సేన్ రాజు, లక్పతి వాళ్య, సోమిరెడ్డి, ప్రసాద్ హరి, గ్రామ పెద్దలు వెంకటరెడ్డి, హరియా రూపా రత్నాకర్‌రెడ్డి, అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రాయింగ్ బుక్స్, పౌష్టికాహారం అందజేత



చిట్యాల,9జనవరి,ప్రభాతవార్త: చిట్యాలపట్టణంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు సత్యసాయిబాబా సేవాసమితి సభ్యులు మెడిశెట్టి రూప్సీ, చందనాగలక్ష్మి, ఎళ్ల జ్యోతి, దొగిపర్తి సువర్ణలు సోమవారం డ్రాయింగ్ బుక్స్, క్రాయోన్స్, పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత ప్రత్యేక ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు స్లీవమ్మ, ఉపాధ్యాయులు బాదం భిక్షపతి, సరిత, వరలక్ష్మి, ప్రమీల, పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా మహేష్

చిట్యాల,9జనవరి,ప్రభాతవార్త: భారత ప్రజాతంత్ర యువజనసమైఖ్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుగా నేరడ గ్రామానికి చెందినవడ్డగాని మహేష్ ఎన్నికయ్యారు. ఆదివారం నాడు నల్లగొండలో జరిగిన డివైఎఫ్ఐ జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో ఎన్నుకున్నారు. మహేష్ మాట్లాడుతూ ఎస్ఐ ,కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో అర్హత సాధించలేకపోతున్నారని, వెంటనే అభ్యర్థులందరికీ న్యాయంచేయాలని డిమాండ్ చేశారు. లేనిఎడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## బిజెపి శ్రేణుల ముందస్తు అరెస్ట్

కేతేపల్లి,9జనవరి,ప్రభాతవార్త: పోలీస్ ఈవెంట్స్‌లో జరిగిన అవకతవకలకు రాష్ట్ర బిజెపి పార్టీ ధర్నాకు పిలుపునిచ్చింది. దీంతో సోమవారం కేతేపల్లి బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో ఐతగోని అనిత, రాచకొండ గోపి, తాడోజు నరసింహచారి, ఐతగోని చంద్రశేఖర్ ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్ట్



కేతేపల్లి,9జనవరి,ప్రభాతవార్త: గ్రామ సర్పంచులకు నిధులరాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వంవహిస్తూ గ్రామీణ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని , గ్రామసర్పంచులకు అండగా ఇందిరా పార్కువద్ద ధర్నా కు వెళ్లకుండా కేతేపల్లి కాంగ్రెస్ నాయకులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయినవారిలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జటంగి వెంకటనరసయ్య యాదవ్, జిల్లా నాయకులు కోట పుల్లయ్య, మండల కాంగ్రెస్ నాయకురాలు నకిరేకంటి మంగమ్మ, గ్రామ అధ్యక్షులు బయ్యా ముత్తయ్య ఉన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిశీలన



కొండమల్లేపల్లి,9జనవరి,ప్రభాతవార్త: మండలంలోని చింతకుంట గ్రామపంచాయితీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ పంది రుద్రమ శ్రీను సోమవారం పరిశీలించారు. ఈ పరిశీలనలో ఉప సర్పంచ్ రేకుల సురేష్, హైస్కూల్ చైర్మన్ ముచ్చర్ల అంజనేయులు, వార్డు మెంబర్లు సరిత యాదగిరి, ఎదుల ఎల్లయ్య పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త: తిరుమలగిరి ప్రాజెక్ట్ అవనిలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని తెలంగాణ ఉద్యమకారిణి, ఆరోగ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజు సోమవారం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో హంస ఫౌండేషన్ చైర్‌పర్సన్ చెరుకు లక్ష్మి, మార్పు సొసైటీ సభ్యులు, ఆరోగ్య ఫౌండే షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు భవనానికి భూమి కేటాయించాలి

కొండమల్లేపల్లి,9జనవరి,ప్రభాతవార్త:



గ్రామ పంచాయితీలో నూతన పాఠశాల భవన నిర్మాణానికి గ్రామపంచాయితీలో గల భూమిని కేటాయించాలని సర్పంచ్ పంది రుద్రమశ్రీను, ఉప సర్పంచ్ యేకుల సురేష్‌లు గ్రామ పెద్దలతో కలిసి కొండమల్లేపల్లి ఎమ్మార్వోకు సోమవారం వినతి పత్రం అందజేశారు. చింతకుంట్ల గ్రామ శివారులో సర్వే నెంబర్ 380లో గల 2ఎకరాల ప్రభుత్వ భూమిని విద్యార్థుల సౌకర్యార్థం నూతన పాఠశాల భవన నిర్మాణానికి కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అంజయ్య, ఎదుల్ల ఎల్లయ్య, గ్యార గిరి, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



నేరేడుచర్లటౌన్ జనవరి 9 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పిఆర్‌టియు వాల్ క్యాలెండర్లు, టేబుల్ క్యాలెండర్లను ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మండల విద్యాధికారి చత్రునాయక్‌లు ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీ నివాసరావు, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రమావత్‌దీప్లానాయక్, పిఆర్‌టియు టిఎస్ నాయకులు ఎన్.సుధాకర్, కె.శ్రీనివాసరెడ్డి, కె. ప్రసాద్, సిహెచ్.వెంకన్న, పి.శ్రీనివాస్, పి.రవి, విజయ, మాధవి, సత్యనారాయణరెడ్డి, పుల్లయ్య, కొండయ్య, వీరారెడ్డి, సైదులు, శ్రీనివాస్, కళా వ్యాణి, ప్రవరతి, కల్పన, స్వాతి, సరస్వతి, లాల్‌సాహెబ్, నగేష్ పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలను ఫ్రీజ్ చేయవద్దు

నేరేడుచర్లటౌన్ జనవరి 9 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయగానే రుణాల సాకుతో రైతులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడం సరైంది కాదని బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేటజిల్లాఇంచార్జ్ రాపోలు నవీన్‌కుమార్ సోమవారం అనా న్నారు. రైతుబంధు డబ్బులు వ్యవసాయ పెట్టుబడులకు ఉపయోగించుకోవచ్చుని రైతులు ఆశ పడగా బ్యాంక్ అధికారులు ఖాతాలను ఫ్రీజ్ చేయగా గతంలో ఖాతాలో ఉన్న డబ్బులను తీసు కునేందుకు వీలువడక అనేక అవస్థలకు గురవుతునా న్నరని, దీంతో యాసంగి పంటకు పెట్టుబడి అందక రైతులు తీవ్ర అవస్థలకు గురవుతునా న్నరని, ప్రభుత్వం చొరవ తీసుకొని రైతుల ఖాతాలు ఫ్రీజ్ కాకుండా చూడాలని కోరారు.

## ఘనంగా విష్ణుసహస్రనామ పారాయణములు



మేళ్ళచెరువు జనవరి 9 ప్రభాతవార్త: స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సామూహిక కుంకుమార్చనలు, పంచామృతాభిషేకములు, సప్తహారతులు, భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు వైభవంగా జరిగా యి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నర్సింహాచార్యులు, నల్లూరి తరుణాచార్యులు, సుదర్శన ం ప్రసాదాచార్యులు, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలోభక్తులు పాల్గొన్నా న్నరు.



## విశ్వహిందు పరిషత్ మండల అధ్యక్షుడు శ్యామ్ శెట్టి

తిరుమలగిరి జనవరి 9 ప్రభాతవార్త: విశ్వ హిందు పరిషత్ మండల అధ్యక్షునిగా శ్యామ్‌శెట్టిశ్యామ్‌ను

## 10,11 తేదీలల్లో కాంప్లెక్స్ సమావేశాలు

పెద్దవూర, జనవరి 9 (ప్రభాతవార్త):

ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు జనవరి 10, జనవరి11 తేదీలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించబడుననని మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాలలో సాధారణ అజెండా అంశాలతో పాటు 1.ఎఫ్ఎల్ఎన్ రెండు రోజుల రిఫ్రెషర్ ట్రైనింగ్‌లో ప్రదర్శించిన ఎఫ్ఎల్ఎన్ మాదిరి బోధన అభ్యసన కృత్యాలకు సంబందించిన వీడియోలను ప్రదర్శించి చర్చించడం. 2. మండలస్థాయిలో నిర్వహించినటు వంటి బోధనాభ్యసన సామాగ్రి మేళలో సబ్జెక్ట వారీగా మొదటి ఐదు స్థానాలు పొందినటు వంటి బోధనాభ్యసన సామాగ్రిపై మూల్యాంకన అంశాల ఆధారంగా ఉపయోగించిన సామాగ్రి, తయారు చేసిన విధానం, ఉపాధ్యాయులు వివరించే విధానం, అభ్యసన ఫలితాల సాధనకు తోడ్పడటం, బహుళ ప్రయోజనాలు చర్చను చేపట్టి అట్టి సామాగ్రిని మెరుగుపర్చుకొనుటకు సూచనలు ఇవ్వడం. టిఎల్‌పి ప్రకారం మోడల్ లెసన్ విత్ టిఎల్ఎం, బడి బయట పిల్లల గుర్తింపు సర్వే 2023 -24పై చర్చించి బడి బయట పిల్లలను బడిలో చేర్పించుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించడం ఉంటుంది. ఉపాధ్యాయులు వచ్చేటప్పుడు తమవెంట ఎవరి భోజనాలు వారే తెచ్చుకోవాలన్నారు. కాంప్లెక్స్‌లు జడ్పీహెచ్ పెద్దవూర, జడ్ ప్రెహెచ్ఎస్ పులిచర్ల, జడ్పీహెచ్ఎస్ చలకుర్తి, జడ్పీహెచ్ఎస్ వెల్మగూడెం, మోడల్ హైసూ ్కల్ పైలాన్ వారికి సమావేశాలు నిర్వహించబడుతాయని తెలిపారు.

## పెరిక కుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



రాజాపేట, జనవరి 09, (ప్రభాతవార్త):

యాదాద్రి భువనగిరి పెరిక కుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం రాజాపేట పెరిక కుల సంఘం అధ్యక్షులు సోమగాని రాజమల్లయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు దాసరి మల్లేషం చేతుల మీదుగా ఆవిష్కరించారు. కుల సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. పెరిక కుల భవన నిర్మాణం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీట్ 2022లో మెడికల్ సీట్ పొందిన విద్యార్థులను అంకతి సంజన, సోమగాని సుదీప్తను ఘనంగా సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు మాడిశెట్టి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్టు అబ్బయ్య, కోట సుధాకర్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ వీరేశం, కోమిరిశెట్టి నర్సింహులు, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మాజీ సర్పంచులు బిక్షకుదురు బాలయ్య, అంకతి బాలయ్య, గ్రేటర్ హైదరాబాద్ మాజీ అధ్యక్షులు దిడ్డి బాలయ్య, బేడిదే కృష్ణ, అంకతి ఎల్లయ్య, సోమగాని కృష్ణ, మెడిశెట్టి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కంటి వెలుగు సమావేశం

నేరేడుచర్లటౌన్ జనవరి 9 (ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వంఈ నెల 18నుండి చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ఈనెల10న స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబా బు, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతి నిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు పాల్గొని తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

## ఏఐవైఎఫ్ నాయకుల అరెస్ట్

నేరేడుచర్లటౌన్ జనవరి 9 (ప్రభాతవార్త



పోలీస్ అభ్యర్థులకు పాత పద్ధతిలోనే రి క్రూట్ మెంట్ నిర్వహించి న్యాయం చేయాలని డిమాండ్‌తో ప్రగతి భవన్ ముట్టడికి తరలి వెళుతున్న ఏఐవైఎఫ్ కార్యకర్తలను సోమవారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ పోలీస్ రిక్రూట్‌మెంట్‌ను పాత పద్ధతిలో నిర్వహించకపోవడం వలన ఈవెంట్స్‌లో అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని, రన్నింగ్, లాంగ్‌జంప్ మీటర్లను పెంచి ఎత్తును డిజిటల్ విధానంలో చూడటం వలన అభ్యర్థులం దరు నష్టపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పద్ధతి ఆధారంగా అభ్యర్థులందరికీ న్యాయం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఉపేందర్, చారుగుండ్ల సాయి, డివైఎఫ్ఐ నాయకులు ఎడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ నాయకులు అరెస్ట్

ఆలేరుటౌన్, జనవరి 09, (ప్రభాతవార్త):



ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల నియామకాల్లో సమస్యలు పరిష్కారం చేయాలని చలో ప్రగతి భవన్ పిలుపుమేరకు హైదరాబాద్‌కు వెళ్తున్న సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు సోమవారం స్థానిక బస్‌స్టాండ్ ఆవరణంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో చెన్న రాజేష్, బోనగిరి గణేష్, గాడిపల్లి ప్రశాంత్, పాశికంటి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



రాజాపేట, జనవరి 09, (ప్రభాతవార్త):

రాజాపేట మండల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం శాఖ ఆధ్వర్యంలో రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత ఆవరణలో సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను రాజాపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ బావాలు కలిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అవసరం నేడు ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సత్యానంద్, జిల్లా బాధ్యులు పెసరు లింగారెడ్డి, దుడుకు జానయ్య, తమ్మాలి శ్రీహరి, కటకం లక్ష్మయ్య, నాందేవ్, బొల్ల మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు మంజూరి చేయించిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు



రాజాపేట, జనవరి 09, (ప్రభాతవార్త):

రాజాపేట మండలంలోని కాల్వపల్లి గ్రామంలో వేల్పుల స్వామి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నందున ఈ విషయం కుటుంబ సభ్యులు ప్రజాసేవ సమితి చల్లూరు గ్రామ కన్వీనర్ మాటూరు శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించిన ప్రజాసేవ సమితి కన్వీనర్, గోల్కార్ కార్పొరేటర్ దూసరి శ్రీనివాస్‌గౌడ్ ఇద్దరు కలిసి మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకుపోయి లబ్దిదారునికి 1,50,000 రూపాయలు ఎల్‌ఓసిని మంజూరు చేయించినట్లు తెలిపారు. ఎల్‌ఓసిని అతని భార్య వేల్పుల విజయకు అందజేశారు. లబ్దిదారులు ప్రజా సేవ సమితి కన్వీనర్‌కు, కార్పొరేటర్‌కు ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసేవ సమితి సభ్యులు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాజాపేటలో స్మైల్ టీం ఆకస్మిక తనిఖీలు



రాజాపేట, జనవరి 09, (ప్రభాతవార్త):

రాజాపేట మండలంలో సోమవారం స్మైల్ బృందం సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇటుకబట్టిల వద్ద, హోటల్స్, ఇతర వ్యాపార సంస్థలు, దాబా రైస్ మిల్లులతో పాటు పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేసిన బృందం బాల కార్మికులను గుర్తించేందుకు ఈ తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. అనాథలు, బాల కార్మికులు, బిక్షాటన చేసేవారు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని 1098 టోల్ ఫ్రీ చైల్డ్ లేబర్ నంబర్‌కు డయల్ చేయాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్టాలపై అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ పూర్తి నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని సహకరించాలని కోరారు.

## భారత తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్



తుంగతుర్తి, జనవరి 9, (ప్రభాతవార్త):

భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు పాతిమా షేక్ అని మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉమారాణి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు పాతిమా షేక్ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి వారి జీవిత చరిత్ర గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు తెలంగాణ మైనారిటీ స్కూల్‌లో ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు అయినా సిరాజ్ ఉన్నిసాకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నజీర్, మైనార్టీ స్కూల్ కో ఆర్డినేటర్ సుదర్శన్, అధ్యాపకులు శారద, ముజీబ్ నసీరుద్దీన్, బాల సాహెబ్ జానీ, శ్రీనివాస్, అశ్వక్, స్కూల్ వార్డున్ అక్రమ్ , కమురుద్దీన్, కటకం బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలి

తుంగతుర్తి, జనవరి 09, (ప్రభాతవార్త):



అధికారులు గ్రామాల్లో క్షేత్ర పర్యటన చేసి ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీపీ గుండగాని కవితరాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు పలు గ్రామాల సర్పంచులు తమ గ్రామాల్లో నెలకొన్న విద్యుత్తు మిషన్ భగీరథ సమస్యలు ఉన్నాయని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. ప్రతి సమావేశంలో విద్యుత్తు తాగునీటి సమస్యలపై చర్చిస్తున్న అధికారులు స్పందించడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. రాబోవు వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ తాగునీటి సఫరా ప్రజలకు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంపీపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, ఎంపీడీవో బీమ్‌సింగ్‌నాయక్, డిప్యూటీ తాశీల్దార్ పుష్పతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలి



మోతె, జనవరి 09, (ప్రభాతవార్త):

ఉపాధ్యాయుల సమస్యలైనటువంటి బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇవ్వవలసిన 3 డీఏలు వెంటనే ప్రకటించాలని, ప్రతి పాఠశాలలో స్కావేంజర్స్‌ను నియమించాలని తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రాంమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మోతె మండలంలోని జడ్‌పిహెచ్ఎస్ నామవారంలో తపస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయడంతో పాటుగా పిల్లలలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించడంలో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు భైర తిరమలేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురభి శ్రీధర్, మిర్యాల శంకర్, గుజ్జ జయప్రకాశ్, బానోత్ సుదీర్, చిమట రాజేశ్వరి, ఇస్రత్ పాతిమా, కె. రాహుల్‌కుమార్, కట్టా కృష్ణయ్య, జనార్దన్ రామ్మూర్తి, దేవిడ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**.... పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నూనె సురేష్**

*దేవరకొండ,9జనవరి,(ప్రభాతవార్త):*

ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని, పాత పద్ధతిలోనే ఈవెంట్స్ నిర్వహించాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నూనె సురేష్ ఒక ప్రకటలో డిమాండ్ చేశారు.న్యాయం కోసం అభ్యర్థులు పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అర్హతల విభాగం తప్పుల తడకగా ఉందని , సవరించాలని అన్నారు.పరుగు పందెంలో ఉత్తీర్ణత సాధించినప్పటికీ లాంగ్ జంప్ విభాగంలో అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని,తక్షణమే రిక్రూట్‌మెంట్ బోర్డు దానిని సవరించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కొత్తగా తీసుకువచ్చిన నిబంధనల కారణంగా లక్షలాదిమంది అభ్యర్థులు ఉత్తీర్ణతను సాధించలేకపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం కక్ష పూరితంగా నిరుద్యోగులకు నష్టం చేస్తుందని అన్నారు. బోర్డు తీరు అప్రజాస్వామికమని అన్నారు. లాంగ్ జంప్‌లో పురుషులకు , 3.80 మీటర్లనుండి ,4.00,స్త్రీలకు 2.20నుండి 2.50,మీటర్లకు



పెంచడంతో అనేక మంది అభ్యర్థులు నష్టపోతున్నారని కొలతలను డిజిటల్ పద్ధతిద్వారా కొలవడంతో సాంకేతిక లోపంతో చాలా మంది అభ్యర్థులు అర్హత కోల్పోయారని, రన్నింగ్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు సివిల్ , కమ్యూనికేషన్,ఫైర్, జైలు,ఎక్సైజ్ విభాగాలలో మెయిన్స్‌కు అవకాశం కల్పించాలని అన్నారు. లాంగ్ జంప్,ఆనాడ లైన్ జంపు అను మతించాలని, డిజిటల్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలేనే మాన్యువల్ గా అభ్యర్థుల ఎత్తు కొలతలను తీసుకోవాలని లేని పక్షంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రిలిమ్స్ పీరీక్షలో తప్పుగా వచ్చిన పరీక్షలకు మార్కులు కలపాలంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని సురేష్ డిమాండ్ చేశారు.

# రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా..

*చింతపల్లి,9జనవరి,(ప్రభాతవార్త):*

మాల్ చౌరస్తానుండి మర్రిగూడెం వెళ్లేరెడ్డు పనులు నత్తనడకన నడుస్తున్న సంగతి విదితమే.ఈ నత్తనడక పనులకు కారణం ఎవరైనా, ఏదైనప్పటికీ నిత్యం ప్రయాణికులు ఇబ్బందులు పడతున్నారు. రోడ్డుపై వచ్చే దుమ్మతో అనారోగ్య సమస్యల బారిన పడుతూ ఉండటమే కాకుండా ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతుండగా ఇప్పటికీ పలుమార్లు ధర్నాలు,కలెక్టర్ ,ఎస్పీ , ఈఈ, డిఈల కాఆరనఆయలయాల ముందు ధర్నాలు నిర్వహించి పలుమార్లు అధికారులను కలిసినా ఫలితం శూన్యం.గుత్తేదారు కాలయాపన చేస్తున్నారని, దీంతో ఆ ప్రాంత ప్రజలకు , ప్రయాణికులకు ,వాహనాదారులకు ఇబ్బందులుకలుగుతున్నాయి. మాల్ నుండి మర్రిగూడకు వెళ్లే ప్రజలు, ఆటో కార్మికులు, తమ్మడపల్లి ,తిరుగండ్ల



పల్లి ,గొరెల్లి , అజిలాపురం గ్రామాలకు నిత్యం ప్రయాణించేవారికి ఇది సమస్యగా మారింది. మంగళవారం ఉదయం 8గంటలకుమాల్‌లో నిర్వహించే ధర్నా కార్యక్రమాలకు పెద్దఎత్తున హాజరై రోడ్డు పనులు పూఆర్త అయ్యేవరకు ఈ పోరాటాలు చేయాల్సి న అవసరం ఉంది.ప్రతి ఒక్కరూ ఈ ధర్నాల కార్యక్రమంలో పాల్గొని రాజకీయాలకతీతంగా పోరాడాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేయిర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్ సమీపంలో గల సేయింట్ థామస్ పాఠశాలలో సోమవారం రోజు రాష్ట్రస్థాయి సైన్స్ ఫేయిర్ (విద్యావైజ్ఞానిక ప్రదర్శన) కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర అటవీ,పర్యావరణ,న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జడ్పిచైర్‌పర్సన్ విజయలక్ష్మి, కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు జ్యోతి ప్రజ్వలన చేసి అట్టహాసంగా ప్రారంభి ఎగ్జిబిట్లను తిలకించి అభినందించారు. మూడు రోజులపాటు జరుగనున్న రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ అవార్డ్స్, మానక్ ప్రదర్శన 2023ని మంత్రులు,ఉన్నతాధికారులు లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 516 మంది విద్యార్థులు, 280 మంది ఇన్స్పైర్ విజేతలతో పాటు గైడ్ టీచర్లు ఈ సైన్స్ ఫేయిర్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బాల శాస్త్రవేత్తలుగా భవిష్యత్తులో అనేక నూతన ఆవిష్క రణలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం నుంచి జాతీయ స్థాయికి 50 ప్రదర్శనలు పంపనున్నట్లు మంత్రి తెలిపారు. గత ఏడాది తెలంగాణకు 8 ఉత్తమ ప్రదర్శనలు ఎంపికవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థు లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి వేదికలపై జపాన్, కంబోడియా దేశాలలో పాల్గొనిసత్తా చాటారని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడకు వెళ్లిన సత్తా చాటాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. 50వ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు అన్ని ఏర్పాట్లు చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా పాలనాధికారికి ధన్యవాదాలు తెలిపారు. ఇక్కడకు వచ్చిన విద్యార్థులు జిల్లాస్థాయి ఉత్తములుగా ఉండి రాష్ట్రస్థాయికి వచ్చారని, ఇక్కడ నుంచి జాతీయస్థాయికి వెళ్లాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో అనేక మార్పులు వస్తు న్నాయని అన్నారు. ప్రతి జిల్లా నుంచి 14 మంది ఎంపికయ్యారని, మంచి ప్రదర్శనతో ఆకట్టు కోవాలన్నారు. సరస్వతి నిలయం నిర్మల్ జిల్లాలో ఈ కార్యక్రమం జరుగడం ఎంతోగొప్ప విషయ మన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శన నిర్మల్‌లో నిర్వహించడం



ఎంతో హర్షదాయకమన్నారు. హైదరాబాద్ కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజులపాటు విద్యార్థులకు, టీచర్లకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన, అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్కడే, రాంబాబు, ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, ఆత్రీఠ రేఖాశ్యాం నాయక్, ఎమ్మెల్సీలు రఘోత్తమ్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్, ట్రిపుల్ ఐటీ వైస్ చాన్స్ లర్ వెంకటరమణ, ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి, డిఈవో రవీంధర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను

# పరామర్శించిన బల్మూరి

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*

ఇల్లందకుంట మండలంలోని కనగర్తి, సిరిసేడు, ఇల్లందకుంట, సీతంపేట, బూజునూరు, రాచపల్లి గ్రామలలో ఇటీవల మృతి చెందిన, వివిధ ప్రమా దాలలో గాయపడిన వారి కుటుం బాలను ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్య క్షులు బల్మూరి వెంకట్ పరామర్శించి తన ప్రభాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి గంగుల పరామర్శ

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య పటేల్ ఇటీవల మృతి చెందాగ సోమవారం వారి నివాసంలో మంత్రిని జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, లక్ష్మి, జిల్లా ఎస్సి, ఎస్టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు ఎలుక ఆంజనేయులు, మానకొండూరు నియోజకవర్గం జడ్పిటిసిలు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మెండి చంద్రశేఖర్ లు కలిసి పరామర్శించి నివాళులు అర్పించారు.

### రాష్ట్రస్థాయికి ఎంపికైన

# శిశుమందిర్ విద్యార్థిని

*ముధోల్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంఘీకశాస్త్రం టాలెంట్ టెస్ట్‌లో ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిరం ఉన్నత పాఠశాల విద్యార్థిని సంగోల్ల జో ్యతి ఉత్తమ ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకుల చేతుల మీదుగా మెడల్, ప్రశంసాపత్రం , ప్రైజ్‌మనీ అందుకుంది. ఎంపికైన విద్యార్థిని ఈనెల 19వ తేదిన హైదరాబాద్‌లో జరిగే టాలెంట్ టెస్టులో పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా ట్యాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థినికి పాఠశాల ప్రభందకారిణి సభ్యులు, ఆచార్యులు, విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

### రాష్ట్రస్థాయి విద్యా,వైజ్ఞానిక ఏర్పాట్లను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కొండాపూర్ సమీపంలో గల సేయింట్ థామస్ హైస్కూల్‌లో ఈనెల 9,10,11వ తేదిలలో నిర్వహించే రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శనివారం రోజు అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, రాంబాబులతో కలిసి పరిశీలించారు. అలాగే గౌతమ్ మాడల్ స్కూల్, విజయహైస్కూల్, ద్యాంగాపూర్ ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లను సందర్శించారు. సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మొదటిసారిగా రాష్ట్రస్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శన మన నిర్మల్ జిల్లాలో నిర్వహిస్తున్నారని, ఈ ప్రదర్శనకు జనవరి 9న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభిస్తారని, ఏర్పాట్లను ఘనంగా చేయాలని సూచించారు. 33 జిల్లాల నుంచి వచ్చే విద్యార్థులకు, గైడ్ టీచర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. 25 భోజన కౌంటర్లను ఏర్పాటుచేయాలని, విద్యార్థులకు, ఉపాధ్యాయులు, వివిపిలకు సఫరేట్‌గా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, ఎంఈవో సుభాష్ చందర్, ప్రభాకర్, సెక్టోరల్ అధికారి పద్మ, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 13న శ్రీగోదా

# రంగనాథస్వామి వారి కళ్యాణం

*ప్రభాతవార్త, ఇల్లందకుంట:*



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంద కుంట శ్రీసీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 13 శుక్రవారం రోజున ధనుర్మాస ముక్కోటి ఉత్స వాలలో భాగంగా శ్రీగోదా రంగనాథస్వామి వారి కళ్యాణ మహోత్స వ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వ హించ బడునని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. కళ్యాణంలో పాల్గొనే దంపతులు రూ.500 చెల్లించి రసీదును పొంది, స్వామివారి కళ్యాణ మహోత్స వంలో పాల్గొని తీర్థ ప్రసా దాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

# ఘనంగా ఫాతిమాషేక్ 192వ జయంతి వేడుకలు

*దేవరకొండ,9జనవరి,ప్రభాతవార్త:*



ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి ముస్లీం మహిళా ఉపాద్యాయుల్లో ఒకరైన ఫాతిమా షేక్ సమాజానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణమాదిగ హక్కుల దండోరా నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ 192వ జయంతి వేడుకలను స్థానిక బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహంవద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఫాతిమాషేక్ ధళితులు,ముస్లీంలు, స్త్రీలు, పిల్లలు కులమత వివక్షకు గురవుతూ విద్యను నిరాకరించిన అట్టడుగువర్గాలకు బోధించారని , అణగారిన వర్గాలకు విద్య అవకాశాలు కల్పించేందుకు ఆమె ఉద్యమం చేపట్టారని అన్నారు. విద్యాభాసానికి కఠినమైనభారతీయ కుల వ్యవస్థను చేధించడానికి ఇంటింటికి తిరి ప్రజలకు వివరించి ఐఖ్యతతో ముందుకు నడిపిందని అన్నారు. బాలికల విద్యను ప్రోత్స హిండానికి పోరాడిన సమాజిక సంస్కర్తలు జ్యోతిబాపూలే, సావిత్రిబాయి దంపతులు ఫాతిమా షేక్‌తో కలిసి పోరాటం నిర్వహించడం జరిగిందని తెలిపారు. 1851లో ముంబైలో సొంతంగా 2పాఠశాలలను స్థాపించి ధళిత పిల్లలకు బోధించడంలో ఆమె ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. ప్రతి సంవత్స రం జనరవి 9వ ఫాతిమాషేక్ జయంతి వేడుకులు నిర్వహించడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు రైస్ చెన్నయ్య, నాయకులు పొట్ట మురళి, ఎర్ర విజయ్, జాని, వెంకటేష్, నరసింహ, అంజయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

*చింతపల్లి,9జనవరి,ప్రభాతవార్త:*



నల్లగొండ జల్లా చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన గోరేటి నరేష్‌విజయ దంపతులకు కొద్దిరోజుల క్రితం పుట్టిన ఆడ బిడ్డ మెదడు సంబందిత వ్యాధితో బాధపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఇప్పటికే 5లక్షలవరకు ఖర్చు చేశారు. ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ దేవరకొండవారు సోమవారం 13 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పోస్ట్‌మ్యాన్‌గా పనిచేస్తున్న సురేష్ దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

## ...... విద్యాసాగర్‌రావు

*చింతపల్లి,9జనవరి,ప్రభాతవార్త:*

విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఉజ్జిని వి ద్యాసాగర్ రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గడియ గౌరారం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగం చేసున్తన్న ఎన్‌ఆర్ఐ కట్ట యశ్వంత్‌రెడ్డి దాతృత్వంతో ఆ పాఠశాలలోని ఏనిరుపేద 150మంది విద్యార్థులకు టైబెల్టు,బ్యాడ్జీలు, షూలు అందజేశరాఉ. ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసి స్వాతి, కాంప్లెక్స్ హెచ్ఎం జంగయ్య,ఎస్ఎంసి చైర్మన్ ఎండి రహీం, పాఠశఢాల ప్రధానోపాద్యాయురాలు సునీఅరునజ్యోతి వార్డు మెంబర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకై సిపిఎం మహాపాదయాత్ర

## పామన్‌గుండ్ల నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర

*కట్టంగూర్, జనవరి 9 ప్రభాతవార్త*

65వ జాతీయ రహదారి పామనగుండ్ల నుంచి వయా పిట్టంపల్లి మీదుగా మర్రిగూడెం బైపాస్ వరకు రోడ్డును విస్తరించి డబుల్‌రోడ్డుగా మార్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కట్టంగూర్ మండలం పిట్టంపల్లిలో ప్రారంభమైన పాదయాత్ర బాదెగూడెం, చంద్రగిరి విలాస్, తాళ్లబాయిగూడెం, మర్రిగూడెం బైపాస్, పెద్ద గడియారం, ప్రకాశం బజార్, మిర్యాలగూడెం రోడ్డు మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు సిపిఎం పార్టీ అధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్ర కొనసాగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా చేసి జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా డబుల్ రోడ్డు విస్తరణకై సిపిఎం నల్లగొండ పట్టణ, కట్టంగూర్ మండల సిపిఎం పార్టీ చేపట్టిన పాదయాత్రకు బిఆర్ఎస్, కాంగ్రెస్, సమాచార హక్కు సాధన సమితి మద్దతు ప్రకటిస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గుంతల మయంగా మారిన ఈ రోడ్డు గుండా నిత్యం వందలాది మంది బాటసారులు ప్రయాణించి ప్రమాదాల బారిన పడి ఎంతో నుంది చనిపోయారని, అనేక మంది గాయాల పాలయ్యారని వారు పేర్కొన్నారు. నల్లగొండ, నకిరేకల్ ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించి డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి త్వరలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ ఎన్నా నర్సి రెడ్డి. మురారి మోహన్, మాద సైదులు, కక్కిరేణి రామస్వామి, గుడుగుంట్ల రామకృష్ణ, దండంపల్లి శ్రీను, నాగులపాటి మల్లేష్, కారింగు మల్లేష్, ధరణబోయిన సైదమ్మ, ఇస్మాయిల్పల్లి శాఖ కార్యదర్శి పెంజర్ల కృష్ణ, పిట్టంపల్లి శాఖ కార్యదర్శి గోలి స్వామి, చిలుకూరి సైదులు, ముస్కు రవీందర్, సెంజర్ల దేవేందర్, గుడుగుంట్ల అశోక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# టియూడబ్ల్యూజెహెచ్-143 కార్యవర్గం ఎన్నిక

*డిండి, జనవరి 9 ప్రభాతవార్త*

తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ 143 మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కమిటీకి సన్మాన కార్యక్రమం డిండి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సోమవారం రోజున ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ ఆదేశానుసారం తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ డివిజన్ నాయకులు కొమ్మినేని ఆంజనేయులు, లింగం, శ్రీరామదాసు మధుసూదనాచారి సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా బల్మూరి సైదులు, ఉపాధ్యక్షులుగా దర్శనం విష్ణు, ప్రధాన కార్యదర్శిగా కటికర్ల లింగమయ్య ,కోశాధికారిగా ఎండి జిలాని, సహాయ కార్యదర్శిగా బికుమాళ్ళ మధు, గౌరవ అధ్యక్షులుగా దుబ్బ శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఎన్నిక చేసినందుకు మండల కమిటీ డివిజన్ నాయకులు అదేవిధంగా జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసన్మానోత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వివిధ పార్టీల రాజకీయ నాయకులు, స్థానిక ఎస్సై సురేష్ ,మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల కాశన్న,ఉపసర్పంచ్ నూకం వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు



ఎంఏ కలిం ,బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గిరమోని శ్రీనివాసులు, బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ ,సిపిఐ మండల కార్యదర్శి బొల్లె శైలేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ,బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గుర్రం సురేష్,రషీద్ వివిధపార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య అకాడమిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్‌ముదిరాజ్

*కట్టంగూర్, జనవరి 9 ప్రభాతవార్త*



బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ఎరసానిగూడెం గ్రామానికి చెందిన గంగదేవి రమేష్ ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ సోమవారం ప్రకటించారు. ఈసందర్భంగా జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసీ మరియు మైనార్టీ సాహిత్య కారులను, ఉద్యమకారులను ప్రోత్సా హించేందుకు గాను 2016 సంవత్స రంలో బిఎస్ఏను ప్రారంభించాన్నారు. దేశంలో 27 రాష్టాలలో బిఎస్‌ఏ ను విస్తరించడం జరిగిందన్నారు. హైదరాబాద్‌లోని బిఎస్‌ఏ సంస్థ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో గంగదేవి రమేష్ ముదిరాజ్‌ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా గంగదేవి రమేష్ ఎస్సీ, ఎస్టీ. బిసీమరియు మైనార్టీ సాహిత్యాన్ని మరింత ముందుకు తీసుకపోవడంతో పాటు, బిఎస్ఏను రాష్ట్రంలో విస్తరించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన బిఎస్‌ఏ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాధా కృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం గౌతమ్, జాతీయ కమిటీసభ్యులు నీరుడు కృష్ణ,హెచ్.విష్ణులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కెఎఫ్‌సిల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

*నల్లగొండ|ప్రతినిధి,9,|ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని కెఎఫ్‌సిలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వాతి తన సిబ్బందితో కలిసి సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కల్తీనూనెతో వివిద రకాల ఫ్రైడ్ చికెన్,రైస్, ఫ్రైస్ వివిద రకాల ఆహార పదార్థాలను తయారు చేస్తూ ప్రజలకు అమ్ముతుండగా అవి కల్తీ నూనెతో చేసినవని నూనెలలో కొననఇన సాయనాలు కలుపుతున్నట్టుగా అనుమానించి నూనెతో తయారు చేసిన శాంపిల్స్ సేకరించి ఫుడ్ ల్యాబ్‌కు తరలించినట్టు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. శాంపిల్స్ నివేదికలు వచ్చిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ,అ వసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని యాదాద్రి జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి తెలిపారు.నల్లగొండ జిల్లా అధికారి స్వాతి సిబ్బందితో కలిసి అనుమానించిన శాంపిల్స్‌ను సేకరించడం జరిగిందని, ఆహార పదార్థాలను కల్తీ చేసి ఎవ్వరు అమ్మినా వారు ఎతంతటివారైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. కల్తీ ఆహార పదార్థాలు ఎవరైనా అమ్మినా, అమ్ముతున్నట్లు అనుమానం వచ్చినా తక్షణమే ఫుడ్‌సేఫ్టీ అధికారులకు పిర్యాదు చేయాలని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# టెన్త్ పరీక్షలో చాయిస్ ప్రశ్నలు పెంచాలి

*భువనగిరి టౌన్, జనవరి 09 ప్రభాతవార్త :*



రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షల్లో మొదటిసారిగా పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను మానసిక ఒత్తిడికి దూరం చేసే విధంగా టెన్త్ క్వశ్చన్ పేపర్లో 30 శాతం చాయిస్ ప్రశ్నలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖాధికారి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రానున్న 10వ తరగతి పరీక్షల్లో పేపర్లను కుదించి 6 పేపర్లు చేయడం ఆహ్వానించదగ్గ విషయం కానీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలు 2 మార్కులకు 3 మార్కుల ప్రశ్నలకు ఎలాంటి చాయిస్ ఇవ్వలేదని వ్యాసరూప ప్రశ్నలు కూడా ఇచ్చిన సమయంలో అన్ని రాయాలని పెట్టారన్నారు. ఈ పద్ధతి వల్ల సిలబస్ మొత్తం ఒకే పేపర్లో విద్యార్థులు రాయాలని సమయం సరిపోదని అన్నారు. ఇలా చేయడం మూలంగా విద్యార్థులు పరీక్ష అంటే కఠినంగా ఉంటుందని ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉందని, ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా కరోనా సమయంలో ఆన్లైన్లో సరిగ్గా డిజిటల్ విద్య అందుబాటులో లేని సమయంలో చదువుకోవడం మూలంగా సరైన అభ్యాసన లేదని అన్నారు. ఈ పరిస్థితి దృష్ట్యా కనీసం ఛాయిస్ లేకుండా చేస్తే విద్యార్థులు నష్టపోతారన్నారు. ఉన్నత విద్యలో ఛాయిస్ ఉండి ఇంజనీరింగ్, మెడిసిన్ లాంటి పరీక్షలకు ఛాయిస్ ఇస్తున్న 10 తరగతికి ఎందుకు ఈ నిబంధన పెట్టార బోర్డు అధికారులు సమాధానం చెప్పాలన్నారు. దీనికి తోడు ఈ పరీక్ష షెడ్యూల్ ప్రతీరోజు పరీక్ష ఉందని ఇంది కూడా ఒత్తిడి పెంచుతుందన్నారు. ప్రతీరోజు కాకుండా రోజు విడిచి రోజు పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వాని ్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, భువనగిరి ఉపాధ్యక్షులు ఎండి.నేహాల్, నాయకులు ఈర్ల రాహుల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంధిరాపార్క్ వద్ద నిరసనకు తరలివెళ్లిన నాయకులు

*భువనగిరి టౌన్, జనవరి 09 ప్రభాతవార్త :*



పిసిసి పిలుపు మేరకు హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద సర్పంచుల హక్కులను కాలరాస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన తెలుపుతూ ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమానికి పిసిసి ప్రధాన కార్యదర్శి, భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. వెళ్లినవారిలో కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వీరవెల్లి సర్పంచ్ తంగళ్లపల్లి కల్పన శ్రీనివాస్, నమాత్‌పల్లి సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ ఉన్నారు.

# ఆహ్వానించకుండా అవమానించారు

*అడ్డగూడూర్, జనవరి 09 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో గిడ్డంగుల కార్పోరేషన్ సంస్థ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ రా ష్ట్ర కార్యదర్శి మందుల సామెల్ విలేక సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో నన్ను గుర్తించి నిబద్ధతగల కార్యకర్తగా గుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్‌గా బాధ్యతలు ఇస్తే పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశానని, తన శ్రమను గుర్తించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2016లో గిడ్డంగుల కార్పోరేషన్ చైర్మన్‌గ అవకాశం కల్పించడంతో తన స్వంత ప్రాంతంలో ఏదో ఒకటి చేయాలనే తలంపుతో అడ్డగూడూర్ మండలంలో తన హయాంలో బారీ గిడ్డంగుల గోదాములు మంజూరు చేయించి ఈ ప్రాంత రైతుల అవసరాల కోసం గిడ్డంగులు అవసరమని పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు 15 వేల మెట్రిక్ టన్నుల దాన్యం నిల్వ చేసే గోదాములకు 2020 జులై 12న భూమి పూజా శంకుస్థాపనకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి విద్యుత శాఖ మంత్రిని స్థానిక ఎమ్మెల్యేను అహ్వానిస్తే కుట్రపూరిత రాజకీయాలతో రాకుండా చేశారని కనీసం గోదాముల నిర్మాణం పూర్తయి ఈ నెల 8న ప్రారంభ కార్యక్రమానికి పిలువకుండా అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదాముల నిర్మాణానికి ఎన్ని అడ్డంకులు సృష్టించినా అధిగమించి సాంకేతిక పరిజ్ఞానంతో సొంత ప్రాంతానికి న్యాయం చేయాలని తలపెట్టిన కార్యక్రమానికి ఆహ్వానించకుండా అవమానించడం సబబేనా అని జగమెత్తారు. ఒక సామాన్య కర్యకర్తకు ఇచ్చే విలువ కూడా ఇవ్వలేదని తుంగతుర్తి ప్రజలు తెలివైనవారని స్థానికులు ఎవరో వారే గుర్తించి వచ్చే ఎన్నికల్లో నిర్ణయిస్తారని ఈ తతంగం అధిష్టానం సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభం

*అడ్డగూడూర్, జనవరి 09 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో ఎస్విఆర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ-వరంగల్ జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు సోమవారం ఎంపిపి దర్శనాల అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలను గుర్తించి ఇలాంటి క్రీడోత్సవాలు నిర్వహించడం సంతోషకరమని, క్రీడలు అనేటివి శారీరక, దేహదారుఢ్యానికే కాకుండా మనిషి మానసిక పరివర్తనకు ఎంతో అవసరమని, క్రీడల్లో ఒక జట్టుకు నాయకత్వం వహించడం అనేది క్రమశిక్షణతో కూడిన అలవాటని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మీలో ఉన్న ప్రతిభను వెలికితీయటేనని జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయి దేశానికి మంచి పేరు తెచ్చేలా క్రీడాకారులు ఎదగాలన్నారు. అనంతరం క్రీడా స్ఫూర్తిగా జెండా ఆవిష్కరణ గావించి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్, బిఆర్ఎస్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, గజ్జెల్లి రవి, బాబు మహాజన్, నీరటి పరుషరాములు, బిజెపి మండల అధ్యక్షులు కడియం సోమన్న, నిర్వహణ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తండ లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించిన సంజీవరెడ్డి

*మోటకొండూర్, జనవరి 09 ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తండ పాండు రంగయ్య తల్లి తండ లక్ష్మమ్మ ఇటీవల మరణించడంతో సోమవారం వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ నాయకులు ఎల్లంల సంజీవరెడ్డి పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాడ సానుబూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు విటల్‌రెడ్డి, అనంతుల నర్సింహరెడ్డి, గందమల్ల జహంగీర్, ఏకు సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ పనులు రద్దు చేయాలి

*భువనగిరి టౌన్, జనవరి 09 ప్రభాతవార్త :*



జిల్లాలో ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ పనులను సోమవారం నుండి రద్దు చేయాలని అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి చిలువేరు రమాకుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బోడ బాగ్యలు తెలిపారు. సోమవారం డిడబ్ల్యూఓ ఆఫీస్‌లో సీనియర్ అసిస్టెంట్ సోమేశ్వర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే పనిని రెండు సార్లు ఆన్‌లైన్‌లో రికార్డులు వ్రాయడం వల్ల అంగన్వాడీలు పనిభారంతో పాటు మానసిక ఒత్తిడికి గురౌతున్నారని అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ పనులను నిలిపివేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ ట్రాకర్ యాప్ పనులు, రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ పనులు ఒకే రకమైన పనులు కావడంతో అదనంగా పనిచేయాల్సి వస్తుందని అన్నారు. సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ పనులు నిలిపివేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీలందరూ ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ పనులను నిలిపివేయాలని కోరారు.

# ట్రాన్స్‌ఫారం పేలి కాడెద్దు మృతి

*గుండాల, జనవరి 09 ప్రభాతవార్త :*

విద్యుత్ ట్రాన్స్‌ఫారం పేలి కాడెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని సుద్దాల గ్రామంలో చోటుచేసుకుంది. బద్దుల నర్సయ్య అనే వ్యవసాయ రైతు రోజువారి కార్యక్రమంలో భాగంగా పశువులను మేపుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పేలి పాడిఎద్దు అక్కడికక్కడే చనిపోయింది. జీవన పోరాటం నిమిత్తం ఉపయోగపడుతున్న కాడెద్దు చనిపోవడంతో రైతు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అఖిలపక్షాల నాయకులు గద్దమీది పాండరి, గూడ ఉపేంద్ర రవీందర్, గూడ మదుసూదర్, ఎగమాటి విద్యాసాగర్‌రెడ్డి, దంతూరు మల్లయ్య, యామగాని గోపాల్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగులు స్వయం ఉపాధిరంగంలో రాణించాలి



భూదాన్‌పోచంపల్లి, జనవరి 09 ప్రభాతవార్త :

దివ్యాంగులు స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో రాణించాని ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పురపాలక కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రీన్‌లైఫ్ ఎనేబుల్ ఇండియా బెంగుళూరు వారి సహకారంతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగులు స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. వికలాంగులకు ప్రభుత్వ పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని, దళితబంధులో కూడా నమోదు చేస్తామని అన్నారు. అనంతరం ఎనేబుల్ ఇండియా రాష్ట్ర ప్రతినిధి మల్లికార్జున్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వికలాంగులు వారి ప్రాంతాల్లో వ్యాపార మార్గాలను ఎంచుకోవాలన్నారు. ఉపాధిరంగంలో రాణించడానికి తమవంతు సహాయాన్ని అందిస్తామన్నారు. గ్రీన్‌లైఫ్ వ్యవస్థాపకులు వాసుదేవరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వికలాంగులకు సహాయ సహకారాలు అందించడమే కాకుండా ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వికలాంగులు వ్యాపార రంగాల్లో ఆసక్తి గలవారు వారి గ్రామపంచాయతీల్లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజర్ వంశి, ఎంపిటిసి యాదగిరి, మాజి సర్పంచ్ బిక్షపతి, సంస్థ మెంబర్ రాజు, జీవిత పాల్గొన్నారు.

# ఫాతిమా షేఖ్ జయంతి

భువనగిరి టౌన్, జనవరి 09 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద భారత దేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఫాతిమా షేక్ సంఘ సంస్కర్త సావిత్రిబాయి ఫూలె సహచరురాలు మహిళా విద్య, బాలిక విద్య కొరకు ఎనలేని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సమాజం నుండి ఎన్ని అవమానాలు ఎదురైనా భరిస్తూ ధైర్యంగా ముందుకు సాగిన వీర వనిత అని అలాంటి వారి చరిత్రను దేశం మరిచిపోవడం చాలా భాధాకరమని ఆవేధన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత ్వం ఫాతిమా షేఖ్ జయంతి, వర్ధంతి ఉత్స వాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు షరీఫ్, ఆఫ్జల్



జావిద్ ఖాద్రి, ఆబిద్ అలీ, మొయిన్ అఖిల్ పాషా, ఇబ్రహీం, హమీద్ పాషా, అమీన్, సలావుద్దిన్, ముజీబ్, అవేస్‌చిసీ_్త, కాజమ్ ఇంతియాజ్, అమీరుద్దిన్, ఇస్తియాక్ సుజాయుద్దిన్, ఆమెర్ ఇర్ఫాన్, కరీం, కామిల్, సోహైల్, ఆమెర్, అతహర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భువనగిరి టౌన్, జనవరి 09 ప్రభాతవార్త :

భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో హెచ్ఎండిఏ, ఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరైన రూ.40 లక్షలతో బీటి రోడ్డు విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రేనేజ్, సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వస్తుందని అన్నారు. గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని, నియోజకర్గ అభివృద్దే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్ గౌడ్, బల్గూరి మధుసూదన్ రెడ్డి, కేశపట్నం రేమష్, సర్పంచులు చిన్నం పాంగు, గంటెపాక యాదగిరి, అంకర్ల మురళీకృష్ణ, ఎంపిటిసిలు బొక్కా కొండల్‌రెడ్డి, సామల వెంకటేష్, నాయకులు కస్తూరి పాండు, కంకల కృష్ణయ్య, జమ్ముల రమేష్, బాల్‌నర్స య్య, కటికె జంగయ్య, సత్తులు, ముల్లె నాగేంద్ర, బాబు, కంకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లు ప్రారంభం

మోటకొండూర్, జనవరి 09 ప్రభాతవార్త :



మండల పరిధిలోని కదిరేణిగూడెం గ్రామపంచాయతీ ఎస్‌డిఎఫ్ నిధులతో సోమవారం సిసి రోడ్డు పనులు గ్రామ సర ్పంచ్ వేముల పాండు, బిఆర్ఎస్ నాయకులు పైళ్ళ సత్యనారాయణరెడ్డి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల వేతనం 26వేలు చేయాలి

నల్లగొండఅర్బన్,9జనవరి,ప్రభాతవార్త:

మిషన్ బగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్టు , ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కార్మికుల వేతనం 26వేలు నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మిషన్ బగీరథ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటి పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి విపతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్స రాలుగా గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్నవీరిని మిషన్ భగీరథ అనే పేరు మార్పుచేశారుతప్ప వీరి జీవితాల్లో ఎలాంటి మార్పులేదని, అతితక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కాంట్రాక్టు కార్మికులకు ప్రతి నెల మొదటి తారీఖున వేతనాలు ఇస్తామని హామి ఇచ్చారని హామి నీటి మూటలా మిగిలిందన్నారు. ప్రతి నెల వేతనాలు 5వ తేదీలోపు చెల్లించాలని, కనీస వేతనం 26గా అమలుచేయాలని ఉద్యోగబద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.యూనియన్ అధ్యక్షుడు జంజరాల శ్రీనివాస్ మాట్లాడుతూ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద భీమా, హెల్త్‌కార్డులు తదితర



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం,సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, యూనియన్ నాయకులు వెంకటేశ్,కుర్తాల సైదులు, మురళి, వెంకన్న, ఆంజనేయులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

చింతపల్లి,9జనవరి,ప్రభాతవార్త:



అఖిల భారత విద్యార్థి సమైఖ్య ఏఐఎస్ఎఫ్ చింతపల్లి మండల సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను డాక్టర్ అలుకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆరగ్నైజింగ్ కార్యదర్శి షేక్ షంషొద్దిన్ మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, నిరంతరం విద్యారంగ సమస్యలకోసం పోరాడుతూ చదువుకై పోరాడు అనే నినాదంతో శాస్త్రీయ విద్యావిధానంకోసం , విద్యప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిన గొప్పచరిత్ర కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కార్యదర్శి వలవోజు శివ , జిల్లా నాయకులు వట్టికోటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల స్థాయి కబడ్డీ క్రీడలు



నకిరేకల్,9జనవరి,ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి సహకారంతో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాల స్థాయి బాలల కబడ్డీ పోటీలను సోమవారం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ , జెడ్‌పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# మండల సర్వ సభ్యసమావేశం

నకిరేకల్,9జనవరి,ప్రభాతవార్త:



ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశం జరిగింది. వివిద శాఖల పనితీరుపై ఆమె ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యంలో భాగంగా ప్రజలందరికీ తరితగతిన బూస్టర్ డోస్ వేయాలని సంబందిత అధికారులకు సూచించారు. 0నుండి 18 సంవత్స రాల బాలబాలికల సమస్యల సరిష్కారానికి బాలల సంరక్షణ కమిటిలు వేయాలని సంబందిత అధికారికి సూచించారు. ఎంపిడివో లక్ష్మారెడ్డి,ఎంపివో నాగలక్ష్మి, ఆయా శాఖ ల అధికారులు మండలంలోని సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు సామ మల్లమ్మ,గాదగోని కిషోర్,సాగర్, కోఆప్షన్ సభ్యులు ఖాసీం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

తుర్క పల్లి ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బినారం నరసింహులు ఓబీసీ మోర్చా తుర్కపల్లి మండల అధ్యక్షుడి తండ్రి అకస్మాత్తుగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఆలేర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు బరిగే మహేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు బినారం కనకయ్య, నాగయపల్లి శంకర్, శ్రీగిరి వెంకటేష్, జూపల్లి రాజయ్య, నాగపురి శోభన్‌బాబు, రాందాస్, ఇటికాల మహేష్, బోల జాంగిర్, షాగ నరసింహులు, తోడేటి జాంగిరి, ఇంద్రనగరం నుండి గ్రామశాఖ అధ్యక్షుడు, చీకోటి కనకయ్య, మోర ఇస్తారి, మామిడి శెట్టి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## బిసిలకు 52 శాతం రిజర్వేషన్లను పెంచాలి : బిఎస్‌పినియోజకవర్గ ఇంచార్జ్ అందోజు శంకరాచారి

చౌటుప్పల్, జనవరి 9 (ప్రభాతవార్త



బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు పెంచాలని, బిసి జన గణన చేయాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జ్ అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బిఎస్‌పి ఆధ్వర్యంలో సోమవారం బిసి జన గణన, బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తగరము సుభాష్ అధ్యక్షతన జరిగిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శంకరాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా శాతం ప్రకారం బిసిలకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ మహిళా కన్వీనర్ కత్తుల పద్మ, కత్తుల పరమేష్, బలికె నరిసంహా, కత్తుల నర్సింహా, ఊదరి రమేష్, నరేష్, పరమేస్,

## అన్ని దానాల్లో కెల్ల రక్తదానం గొప్పది

చౌటుప్పల్, జనవరి 9 (ప్రభాతవార్త




చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంకు చెందిన గుండెబోయిన ఐలయ్య-అనుసూయల సంస్మరణ సభ సందర్భంగా ఏర్పాటు చేసిన కర్తదాన శిబిరాన్ని ప్రకృతి వనం ప్రసాద్, సినీ నటుడు, నిర్మాత, డైరెక్టర్ లక్ష్మీకిరణ్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరు ధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. డా॥గుండెబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జాంగీర్, ఎండి.పాషా, గుండెబోయిన అయోధ్య, చిలుకాని మల్లేశం, గుర్రం వెంకట్‌రెడ్డి, నలత్త లింగయ్య, బండారు నర్సింహా, బచ్చనగోని గాలయ్య తదితరులున్నారు.

## ఎల్లగిరిలో దివీస్ ఉచిత మెగా పశువైద్య శిబిరం




చౌటుప్పల్, జనవరి 9 (ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం మూగ జీవాల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని సర్పంచు రిక్కల ఇందిరా సత్తిరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి డా॥శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పశువులకు పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. గ్రామానికి చెందిన రైతులు ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన దివీస్ యాజమాన్య ంకు రైతులు, గ్రామ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, రైతులు తదితరులున్నారు.

## వాసాలమర్రి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం

తుర్కపల్లి, (ప్రభాతవార్త :

తుర్కపల్లి మండల వాసాలమర్రి గ్రామాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ అక్టోబర్ 2020లో దత్తత తీసుకున్నట్లు ప్రకటించారని, అప్పటి నుండి ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ముఖ్యమంత్రి హామీ మేరకు గ్రామంలో అందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, నిర్మిస్తారని హామీ ఇచ్చినట్లు, ఇంతవరకు నిర్మించకపోవడంపై గ్రామస్తులు తాము ఇల్లు నిర్మించుకోవడానికి ఇండ్ల పర్మిషన్‌లు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇట్టి విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వాసాలమర్రి గ్రామసర్పంచ్ పోగుల ఆంజనేయులు, వార్డు సభ్యులు సోమవారం గ్రీవెన్స్ డేలో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రమేళ సత్పతికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఉపసర్పంచ్



పలుగుల మధు, వార్డు సభ్యులు మెరుగు సతీష్,పలుగుల రజినికుమార్, కొక్కొండ రాణి, వసంత, మహాలక్ష్మి, కో.ఆప్షన్ సభ్యులు సూరంపల్లి మురళి, కొకొండ సత్తయ్య, దానయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహిళలచే వడిబియ్యం

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 9 (ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సోమవారం గోదాదేవి అమ్మవారికి మహిళలచే వడిబియ్యం సమర్పించారు. ప్రాతః కాలంలో భక్తుల గోత్ర నామాలతో పూజలుప్రారంభించారు. విష్ణుసహస్ర, గోదా, రామానుజ అష్టోత్తరాలను జరిపారు. మహిళలు తిరుప్పావైని శ్రావ్యంగా పఠించారు. స్థానిక దంపతులు దోసపాటి నర్సింహామూర్తి శోభారాణి కుటుంబ సభ్యుల ఇంటి వద్ద నుండి వడి బియ్యాన్ని దేవాలయానికి మేళతాళాలతో, అన్నమయ్య భజన మండలి వారి కీర్తనలతో తీసుకువచ్చారు. తదనంతరం గోదా అమ్మవారిని మండపంలో భద్రపీఠంపై అధిష్టింపజేసి షోడోపచారాలను అర్చకులు జరిపారు. పట్టువస్త్రా లతో, పూలు, తులసిమాలలతో అమ్మవారిని అందంగా అలంకరించి అష్టోత్తరాలు జరిపారు. పూజ చేయించే దంపతులతో కుంకుమార్చన నిర్వహించారు. 9 రకాల పండ్లతో, స్వీట్లతో, పూలదండలతో వడిబియ్యాన్ని దేవాలయం చుట్టూ మేళతాళాలతో ప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు స్వా నాచార్యులు 10వ వార్డు కౌన్సిలర్ గుండా ఫణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాలన అందించిన ఎన్‌టిఆర్

గరిడేపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారంజక పాలన అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్‌టిఆర్‌కే దక్కుతుందని మండల టిడిపి అధ్యక్షులు కీసరి నాగయ్య అన్నారు. సోమవారం ఆయన గరిడేపల్లిలో మాట్లాడుతు ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికి 40 సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రజలు ఆయన జ్ఞాపకాలను మరిచిపోలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని మట్టి కరిపించి టిడిపి అధికారంలోకి తీసుకొచ్చి ఎన్‌టిఆర్ సంచలనం సృష్టించారని తెలిపారు. సామాన్యుల కష్టసుఖాలను తెలిసిన ఎన్‌టిఆర్ ఆదర్శ పాలన అందించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ల ముఖ్యమంత్రిగా అధికారం చేపటిన అనంతరం పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను రూపకల్పన చేసి చరిత్ర సృష్టించారని తెలిపారు. పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలు చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి జరుగు తుందన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనకలిగుండాలి: తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్

అర్వపల్లి, జనవరి 09, (ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ వాణి శ్రీకాంత్‌రాజు అన్నారు. సోమవారం అర్వపల్లిలోని శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు భైరబోయిన సైదులు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇరుముడి కార్యక్రమం



అర్వపల్లి, జనవరి 09, (ప్రభాతవార్త:

అర్వపల్లిలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములు శబరిమలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి డాక్టర్ జైరిపోతుల లక్ష్మణ్‌గౌడ్, జమీందార్, గంజిశంకర్, ఆకారపు నాగరాజు, హరిగా నాగరాజు, మల్లేష్, మీసాల మహేస్, రంజిత్‌కుమార్, శేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇరుముడి కార్యక్రమం

మోతె, జనవరి 09, (ప్రభాతవార్త:



అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని సర్వారం గ్రామంలోని గంగాభవాని అమ్మవారి సన్నిదిలో అయ్యప్ప స్వామి దీక్షాపరులు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. 41 రోజులు నియమ నిష్టలతో, భక్తి శ్రద్ధలతో దీక్షను పురస్కరించుకొని సోమవారం గురుస్వాముల చేతుల మీదుగా ఇరుముడులను ధరించి శబరిమల యాత్రను బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ ఇందిరా పురుషోత్తం, ఎంపీటీసీ మేకల ఉపేంద్రశ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు పల్స్ మల్సూర్, మాజీ సర్పంచులు గురు కృష్ణ, బాలాజీ, వద్దే వీరయ్య, మిక్కిలినేని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు షిర్కే క్వార్టర్లు కేటాయించాలి

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తువారికి ఖాళీగా ఉన్న శ్రీలంక షిర్కే క్వార్టర్లను అద్దెప్రాతిపదికన కేటాయించాలని సింగరేణి సిఎండికి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సోమవారం లేఖ రాసారు. సింగరేణిలో ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న కార్మికులకు ఇంటి అద్దె రూపంలో వారికి ఆర్థికంగా భారం పడుతుందని సింగరేణి కార్మికులకు కేటాయించిన తరువాత మిగిలిన శ్రీలంక షిర్కేక్వార్టర్లను నామమాత్రపు అద్దె ప్రాతిపదికన వారికి కేటాయించేవిధంగా చూడాలని ఆయన అన్నారు. సింగరేణి సంస్థలో ఎనో సంవత్సరాలుగా ఆఫ్ లోడింగ్ కంపెనీలు, సివిల్ కాంట్రా క్లర్లు, వాటర్ సప్లై, సానిటరి డ్రైవర్లు అనేక విభా గాల్లో దాదాపు 1000 మంది కాంట్రాక్టు కార్మికులు ఆర్జీ 2 ఏరియా పరిధిలో పనిచ ేస్తున్నారని ఆయన పేర్కొ న్నారు. స్వంత ఇల్లు లేని కాంట్రాక్టు కార్మికులు సింగరేణి క్వార్టర్లలో ఉంటున్నారని వీరికి యాజ మాన్యం నీటి సరఫరా విద్యుత్ సరఫరా నిలిపివేయటంతో



వారు అనేక ఇబ్బందులు పడు తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వెంకట్రా పుపల్లి ఆర్జీ3కి చెందిన శ్రీలంక షిర్కే క్వార్టర్లలో 1000 కా ్వర్టర్లు ఖాళీగా ఉన్నాయని వీటి అద్దె ప్రాతిపదికన కాంట్రాక్టు కార్మికులకు కేటా యించాలని ఆయన కోరారు. అప్పటి వరకు సింగరేణి క్వార్టర్లలో ఉంటున్న వారికి తొలగించిన నీటి కనెక్షన్‌ను, విద్యుత్ కనెక్షను పునరు ద్ధరించాలని ఆయన సిఎండిని కోరారు.

## ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు

మంథని రూరల్ - ప్రభాతవార్త



రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం జరగే వరకు తమ పోరాటం ఆగదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొర్రెంకల సురేష్, జిల్లాఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్ పేర్కొన్నారు. సోమవారొం ఛలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెలుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో దేహదారుడ్య పరీక్షల్లో అనేక తప్పులు, కొత్త నిబంధనలు తీసుకవచ్చి అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త నిబంధనలతో అభ్యర్థులు అనేక ఇబ ్బదులకు ఒత్తిడిలకు లోనవుతున్నారని వారు పేర్కొన్నారు. ఈవెంట్‌లో ఎక్కడా లేని వి ధంగా పెంచారని అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సాగర్ పాల్గొన్నారు.

## జాతీయ కరాటే టోర్నమెంట్‌లో మంథనికి బంగారు పతకాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

జాతీయ కరాటే టోర ్నమెంటులో మంథనికి చెందిన జపాన్ సిటోరియా కరాటే అకాడమి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనభర్చి బంగారు



పతకాలు సాధించారని కోచ్ కావేటి సమ్మయ్య తెలిపారు. ఈనెల 8న హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన ఈ కరాటే పోటీల్లో కటా విభాగంలో ఎం.మణిదీప్, కుమిత విభాగంలో కె.అశ్విన్‌బాబు బంగారు పతకం అందుకున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఓపెన్ కుమితి గర్ల్ ్స విభాగంలో ఎం.హాసిని గ్రాండ్ చాంపియన్ షిప్ కైవసం చేసుకుందని ఈ పోటీల్లో మొత్తం 7గురు పాల్గొనగా రెండు బంగారు పతకాలు ఒక గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించారని ఆయన తెలిపారు. విజేతలను జపాన్ సిటోరియా రాష్ట్ర అధ్యక్షుడు పి. పాపయ్య, సీనియర్ కరాటే మాస్టర్లు మాడ సంపత్, వి. రవి అభినందించారు.

## కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుని పుట్టినరోజు వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు,జూలపల్లి మండలంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండ వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకల్ని సోమవారం ఎలిగేడు మండల అధ్యక్షుడు బింగి రాజు,కార్యదర్శి రాయనవేని వేణి శ్రీనివాస్,జూలపల్లి మండల అధ్యక్షుడు అమరగొని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వీట్లు, కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టు భాస్కర్,బూర్ల రాజేష్,కోడూరి రాజేష్,రాజు, ఆంజ నేయులు, సిద్ధి, సంపత్, అడ్డగుంట తిరుపతి,పాండు వెంకటసాయి, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని సింగాపూర్ గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచ గెలుపొందిన విజేతలకు బిఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ప్రణవ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద మంజుల - సమ్మిరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసి హాస్టల్ నూతన భవనం ఏర్పాటు చేయాలని వినతి

**- టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రె శ్రీధర్‌రెడ్డి**

హుజూరాబాద్, ప్రభాతవార్త :



బీసి హాస్టల్ నూతన భవనం ఏర్పాటు చేయాలని వెనుకబడిన తరగతుల శాఖ అధికారి రాజామోహన్‌కు టివివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్రె శ్రీధర్‌రెడ్డి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల విద్యార్థులు చలికి ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులకు దుప్పట్లు, స్వేటర్లు, వేడి నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క వసతి గృహంలో మెనూ పాటించడం లేదని, పరిశుభ్రతను పాటించడం లేదని, ప్రతి రోజు ఏదో ఒక చోట ఫుడ్ పాయిజన్ జరుగుతుందని, అధికారుల పర్యవేక్షణ లేకనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కనీస మౌళిక వసతులు కల్పించాలని శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి బల్మూరి పరామర్శ

హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొమురారెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ సీనియర్ నాయకులు సమ్మెట సంపత్ కుమార్, తరుణ్, అరవింద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతున్ని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:




చొప్పదండి పట్టణానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కస్తూరి శ్రీదర్ తండ్రి మల్లేశం అనారోగ్యంతో మృతిచెందగా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చీకట్ల రాజశేఖర్, నాయకులు కొత్త గంగారెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి,మహేపుని మల్లేశం, మహ్మద్ షఫిక్ రహ్మాన్‌పాషా, దండే క్రిష్ణ, ఆరెల్లి చంద్రశేఖర్, నలుమాచురామకృష్ణ, ఆకుల సురేష్, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మావురంమహేష్, కొక్కుల రాంమోహన్, కస్తూరి శేఖర్,పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా అల్లెంకి అచ్చయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా అల్లెంకి అచ్చయ్య నియమి తులయ్యారు. వాస్లవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 107వ క్యాబినేట్ స్వీకారోత్సవం మంచిర్యాలలోని ఎస్‌విఎస్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గవర్నర్ కొండ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇరుకుల్ల రామక్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌గా అల్లెంకి లచ్చయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు జిల్లా అడిషనల్ ట్రెజరర్‌గా కోటగిరి శ్రీనివాస రావు, గండె శ్రీ వీరేశం, రీజనల్ సెక్రటరీగా బొల్లం అనిల్ ఉమార్, వాసవి క్లబ్ గోదావరిఖని కోశాధికారిగా సాయికృపా ప్రమాణ స్వీకారం చేశారు.

## వెదురుగట్ట జిపి భవనానికి 20 లక్షలు మంజూరు

చొప్పదండి ప్రభతవార్త:

మండల పరిధిలోని వెదురుగట్ట నూతన గ్రామ పంచాయితి భవనానికి ఇరువై లక్షల రూపాయల నిధులను కేటాయించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పంచాయితి భవనానికి మరిన్ని నిధులు కేటాయిస్తానని తెలిపిన సుంకె రవిశంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెదురుగట్ట గ్రామ సర్పంచ్ సుచరిత దేవి ఆధ్వర్యంలో పాలక వర్గ సభ్యులు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే రవిశంకర్ సహకారంతో మండలంలోని అత్యాధునిక హంగులతో నిర్మాణం పూర్తి చేస్తానని సర్పంచ్ తెలిపారు.

# సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

*నాంపల్లి, జనవరి 09 (ప్రభాతవార్త)*

మండల పరిధిలోని నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన పేదలకు ఇంటి స్థలాల కోసం గత 17 సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇంటి స్థలాలను వెంటనే పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు చెందిన నిరుపేదలైన 200 మందికి గ్రామం లోని 167, 175, 237, 334, 166 సర్వే నెంబర్లలో ఏడెకరాల ఇరవై కుంటల భూమిని పేదలకు ఇచ్చారని, ప్రస్తుతం ప్రజాప్రతినిధులు, అధికారులు క్రీడా స్థలాలు, రైతు వేదికల పేరుతో వెనక్కి తీసుకోవాలని ప్రయత్ని స్తున్నారన్నారు. తక్షణమే పేదలకు ఇచ్చిన భూమిని పేదలకు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం



పేదల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆక యాదయ్య, మహేష్, యాదమ్మ, వెంకటమ్మ, అలివేలు, సుల్తాన్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా విప్లవ జ్యోతి ఫాతిమా బేగం

*కోదాడ టౌన్, జనవరి 09 (ప్రభాతవార్త)*



మహిళల విద్యాభ్యున్నతికి సావిత్రిభాయి పూలే ఉద్యమ సహచరిణి షేక్ ఫాతిమా బేగం పాటుపడ్డారని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఫాతిమా బేగం 192వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళల విద్య, అభ్యున్నతికి ఫాతిమా బేగం చేసిన సేవలు చిర స్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్, యర్రమళ్ల నాగమణి, సాలె రామారావు, వెంపటి నాగమణి, ఆశాబేగం, రేష్మా, మన్మధలు పాల్గొన్నారు.

## ఘనంగా నోముల నర్సింహయ్య జయంతి వేడుకలు

*నిడమనూరు, జనవరి 09 (ప్రభాతవార్త)*



నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే దివంగత నోముల నర్సింహయ్య 67వ జయంతిని సోమవారం మండల పరిధిలోని వేంపాడు స్టేజి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ నోముల నర్సింహయ్య, రామ్మూర్తి యాదవ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, మాజీ ఎంపిపి రామచంద్రయ్య, బహునూతల నరేందర్, హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జానయ్య, మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతు వెంకటేశ్వర్లు, కళావతి, సర్పంచులు అర్వ స్వాతి అశోక్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, రవి, శ్రవణ్, ఎంపిటిసి సంతోష్, కొండల్, వెంకటాచారి, జంగిలి శ్రీనివాస్, రాము, సాయిబాబు, సైదయ్యచారి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

*మర్రిగూడ, జనవరి 09 (ప్రభాతవార్త)*



ఈ నెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సార్గా కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహాసభల పోస్టర్లను ఆయన ప్రధానోపాధ్యాయుడు భిక్షమయ్య, సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన డిఎ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలకు మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రతినిధులు సుందరయ్య, దీవంత, శీనయ్య, నారాయణ రెడ్డి, శ్రీను, మంజుశ్రీ, సుధారాణి, అంజయ్య, ఎల్. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*తిరుమలగిరి జనవరి 9 (ప్రభాతవార్త)*



తిరుమలగిరి మండలకేంద్రంలో ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎస్ఎస్‌సి 1997-98 బ్యాచ్ విశ్వభారతి పూర్వ వి ద్యా ర్థులు 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, యాదగిరి, కరీం, శర్మ, రామ్మోహన్, సోమయ్య, సుహాసిని, ఉపాధ్యాయురాళ్లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం వలన స్నేహితుల కలయిక, చిన్ననాటి మధుర జ్ఞాపకాలు చర్చించుకుంటున్నారని తెలిపారు. ఇలాగే ఎప్పుడు కలిసిమెలిసి ఉంటు ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నడిపించిన విద్యార్థులు బాలాజీ, పూర్ణ చందర్, వెంకటేష్, శేఖర్, సతీష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శోభారాణి, విజయ, శిరీష, జ్యోతి, యాదగిరి, రామకృష్ణ, మహేందర్, సైదులు, వేణు పాల్గొన్నారు.

## గుంటికగూడెం సర్పంచ్‌గా గుడిష శంకరయ్య

*నిడమనూరు, జనవరి 09 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని గుంటికగూడెం గ్రామ సర్పంచ్‌గా 4వ వార్డు సభ్యులు గుడిష శంకరయ్యను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, ఎంపీవో రామలింగయ్య అధ్యక్షతన సర్పంచ్ ఎన్నికలో ఆరుగురు వార్డు సభ్యులు పాల్గొని గుడిష శంకరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో సర్పంచ్‌గా గెలిచిన గన్నేపాక స్వామి మృతి చెందడంతో ఉపసర్పంచ్‌గా ఉన్న అక్కి సరితకు ఇంచార్జి సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించారు. ఆమెపై గత నెల 30న వార్డు సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తొలగించారు. దీంతో కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గుంటిగూడెం గ్రామ సర్పంచ్‌గా గుడిష శంకరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సంతోష్, కార్యదర్శి సరిత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎంశ్రీకి ఎంపికైన పాఠశాలను తనిఖీ చేసిన బృందం

*కోదాడ రూరల్, జనవరి 09 (ప్రభాతవార్త)*



మండలంలోని శ్రీ కట్టా సాయిభవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, అంబేద్కర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలను సోమవారం తనిఖీ బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యాశాఖ ఎంపిక చేసిన పాఠశాలల్లో భౌతిక వసతులు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు, పాఠశాల, తరగతి గదులు, మౌళిక సదుపాయాలు తదితర అంశాలపై సమగ్ర పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాఠశాలల్లో డిజిటల్ ఎడ్యుకేషన్, మౌళిక సదుపాయాలకు నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ తనిఖీ బృందంలో మండల నోడల్ అధికారి వి. రామారావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజు, ముత్తవరపు భాస్కర్‌రావు, ప్రధానోపాధ్యాయులు శివకుమారి, శ్రీనివాసరెడ్డి, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

*గరిడేపల్లి, జనవరి 9 (ప్రభాతవార్త)*

మండల కేంద్రమైన గరిడేపల్లిలో సోమవారం డివైఎఫ్ఐ,ఏఐవైఎఫ్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా మండల సిపిఎం,సిపిఐ కార్యదర్శులు షేక్ యాకూబ్, పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతు పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని పాత పద్ధతిలోనే రిక్రూట్‌మెంట్ జరపాలని డిమాండ్ చేస్తు చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న వారిని పోలీసులు అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు. యువ నాయకులను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించడానికి వెళ్లిన వారిని కూడా అరెస్టు చేశారని తెలిపారు. డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు,కార్యకర్తలను ఉదయం ఆరుగంటలకే అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. నైజాం నవాబును మరిపించేలా రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. అరెస్టు అయిన వారిలో సిపి ఎం నాయకులు హుస్సేన్ ఏఐవైఎఫ్ నాయకులు పంగ సైదులు, ఈద మధు, హలీమ్, నవీన్, కరుణాకర్,పెంటయ్య, ముదిన్‌బాషా, రవి, శ్రీను, మహేష్,



## 13లోపు ధరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, జనవరి 09 (ప్రభాతవార్త)*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో 2022-23 విద్యా సంవత్సరంలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు కోరే అభ్యాసకులు అపరాధ రుసుము ఈ నెల 13లోపు చెల్లించి ధరఖాస్తులు చేసుకోవచ్చని కోఆర్డినేటర్ మైనం శోభన్‌బాబు తెలిపారు. సర్టిఫికెట్లను పాఠశాలలో సమర్పించి ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా కోల్‌కారిడాల్ రోడ్డు

## స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టుల వద్ద చర్యలు తీసుకోవాలి-కార్మికులు



రామగిరి, జనవరి09, (ప్రభాతవార్త)

మండలంలోని సింగరేణి సంస్థ సెంటినరీకాలనీ నుంచి యైంటిక్లైన్ మీదుగా గోదావరిఖని వరకు నిర్మించిన కోల్ కారిడాల్ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారుతుందని కార్మికుల్లోంచి, కార్మిక సంఘాల నాయకుల్లోంచి, పలువురు సింగరేణి అధికారుల్లోంచి గుసగుసలు వినిపింస్తున్నాయి. వివరాల్లోకి వెళ్లితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ గతంలో సెంటినరీకాలనీ నుంచి యైంటిక్లైన్ మీదుగా గోదావరిఖని వరకు నిర్మించింది. అయితే ఈరోడ్డు సెంటినరీకాలనీ జోన్2 (శ్రీలంక క్వార్టర్ల) నుంచి జెఎన్టీయూ కళాశాల వరకు ఏర్పడ్డా గుంతలతో ప్రయాణికులు ప్రమాదాల భారీన పడుతున్నారు. అదే విధంగా సోలర్ ప్లాట్ వద్ద సింగరేణి సంస్థ ప్రమాదాలు జరుగకుండా వేగనిరోధక నిర్మూలనలో భాగంగా ఏర్పటు చేసిన స్పీడ్ బ్రేకర్లు (పెద్దవి) ఎత్తుగా ఉన్నాయని దీంతో పలువురు ప్రమాదాలకు గురైతున్నారన్నారు. అదే విధంగా ముల్కలపల్లి వద్ద ఉన్న కల్వర్టుల వద్ద రోడ్డు కలుపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి (టేపర్ వరుస క్రమంలో కలుపలేదని) రోడ్డును కలిపారని దీంతో ఇవి ఏర్పడకపోవడంతో ఇటీవలే కాలంలో అనేక మంది కార్మికులు, పలువురు ప్రయాణికులు ప్రమా దాలకు గురైతున్నారని కార్మిక ల్లోంచి, కార్మిక సంఘాల నాయకు ల్లోంచి, పలువురు సింగరేణి అధికారుల్లోంచి గుసగుసలు వినిపింస్తున్నాయి. ఇదే రోడ్డు వేంట ఇద్దరు ఆర్జీ2,3 జీయంలు, జీయం కార్యలయంలోని అధి కారులు సైతం ఈ సెంటినరీకాలనీ నుంచి యైంటిక్లైన్ మీదుగా ప్రయాణం సాగిస్తున్నారని సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి మారో ప్రమాదం ఎవరికి జరుగక ముందే ఈ ప్రాంతంలోని గుంతలను కూడ్చాలని, అదే విధంగా స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టుల వద్ద రోడ్డును (టేపర్ వరుస క్రమంలో కలుపాలని) కార్మికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

**గుంతలను కూడ్చాలి,స్పీడ్ బ్రేకర్లును సరిచేయాలి..బిఆర్ఎస్ నాయకులు బురుగు రాజుగౌడ్,**

సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా నిత్యం డ్యూటీకి వెళ్లే పలువురు సింగరేణి కార్మికులు, పలువురు ప్రయాణికులు ప్రమాదాలకు గురైతున్నారు. గత రోజులుగా పలువురు మండలంలోని సింగరేణి సంస్థ సెంటినరీకాలనీ నుంచి యైంటిక్లైన్ మీదుగా గోదావరిఖని వరకు నిర్మించిన కోల్ కారిడాల్ రోడ్డుపై ప్రమాదాలకు గురై య్యారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు సెంటినరీ కాలనీ జోన్2 (శ్రీలంక క్వార్టర్ల) నుంచి జెఎన్టీయూ కళాశాల వరకు ఏర్పడ్డా గుంతలను కూడ్చాలి, అదే విధంగా వాహనాల స్పీడ్ నివారణకు ఏర్పాటు చేసిన బ్రేకర్లును సరి చేయాలి, అలాగే రోడ్డుమధ్యలో ఉన్న కల్వర్టుల వద్ద రోడ్డును స్లోప్ క్రమంలో ఏర్పటు చేసి రాత్రివేళ సమయంలో కొన్ని లైట్లు వెలుగడం లేదు వాటిని సరిచేయాలి బిఆర్ఎస్ సీనియర్ యువనాయకులు బురుగు రాజుగౌడ్,



# అంబాల ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించిన సిద్దిపేట జిల్లా అడిషనల్ ఎస్పి మహేందర్

జమ్మికుంట, ప్రభాత వార్త:

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ (ఎంఎస్‌కె) టీమ్ వ్యవస్థాపకులు ముక్కెర సంపత్ ఆధ్వర్యంలో గత నెలలో ఢిల్లీలో నిర్వహించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ వివిధ రంగాలలో నైపుణ్యత కలిగిన అందరికి జాతీయ అవార్డులు అందుకున్న వారికి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి కలలపై మక్కువైన జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) డప్పు, ఆర్ట్, పాటల రంగాలలో జాతీయ కళారత్న అవార్డు తీసుకున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా అడిషనల్ ఎస్పి మహేందర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ.... మట్టిలో ఉన్నటువంటి మాణిక్యాలను వెలికితీస్తూ మరింతగా ఈ సమాజానికి గొప్పగా పరిచయం చేస్తున్నటువంటి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణకు ప్రభను ఆ సంస్థకు పరిచయం చేసిన హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన కవి గాయకులు ముక్కెర సంపత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభు చేతి నుండి జాలువారిన అద్భుతమైన చిత్రాల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల మన్ననలను పొందుతూ తమ చిత్రాలు ద్వారా సమాజంలో గొప్ప గుర్తింపు తెచ్చుకుని జీవిస్తున్నట్లు తెలుపుతూ తమ డప్పు కళ ద్వారా గల్లీలో ఉన్నటువంటి డప్పు వాయిద్యాన్ని ఒక కళగా మార్చాలని తపనతో 2018లో హుజురాబాద్‌లో కళా రవళి అసోసియేషన్ నిర్వహించినటువంటి వేదికలో ప్రపంచ గిన్నిస్ బుక్కు రికార్డును సృష్టించారు. సుమారు 1500 మంది డప్పు కళాకారులకు నాయకత్వం వహించిన ఘనత ఆయన సొంతమని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి గొప్పగా సన్మానం ఏర్పాటు చేసిన ఆడిషనల్ ఎస్‌పి మహేందర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు. ఇలాంటి అవార్డులు, సన్మానాలు మరింత బాధ్యతను సమాజంలో పెంచుతాయని తెలిపారు. కళలు కళ కోసం కాదని, ప్రజల కోసం పనిచేయాలని నల్ల రాధాకృష్ణ స్ఫూర్తితో ముందుకు సాగుతూ సమాజంలో ఉన్నటువంటి నిరుపేదలకు తమ వంతు సాయశక్తుల సేవా కార్యక్రమాలు చేస్తూ సహాయం అందిస్తున్నట్లు ప్రభు తెలిపారు.



# జ్యోతిష్మతి లో టెక్నాలజీస్ ఆఫ్ ఫ్యూచర్‌పై అవగాహన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:




జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులతో అమెరికా వైస్ ప్రెసిడెంట్ క్యాప్ జెమిని అవగాహన కల్పించారు. టెక్నాలజీస్ ఆఫ్ ఫ్యూచర్ అను అంశంపై మాట్లాడుతూ... ఆధునాతన టెక్నాలజీస్ అయిన డాటా సైన్స్, ఆర్టిఫిషియల్, ఇంటలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, మెషీన్ లర్నింగ్ వంటి అంశాలను నేర్పడం అద్భుతమైన ప్యాకేజీతో ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. విద్యార్థులు ఒక్క నిముషాన్ని కూడా వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయాన్ని ఇప్పుడు వృధాచేస్తే భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తుందని అన్నారు. జీవితంతో చదువుని సమతుల్యం చేసుకోవాలి, విద్యార్థులు కొంటెతనాన్ని విడిచి, జీవితాన్ని సీరియస్‌గా తీసుకుని శిఖరాలు చేరుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగరరావు, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... విద్యార్థులు చక్కని ప్రణాళికత ముందుకెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాక్స్ స్కిల్ ల్యాబ్ డైరెక్టర్ మహేష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువకుడి వైద్య చికిత్సకు సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన సాగర్ అనే యువకుడు అనారోగ్యం బారిన పడగా అతనికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ ను స్థానిక నాయకులు కోరగా స్పందించిన ఎమ్మెల్యే సాగర్ వైద్య చికిత్సకు రూ. 35వేల సిఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కును మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం సాగర్ తండ్రి గంగవ్వకు రామన్నపేట సర్పంచ్ గడ్డం జలజ, బిఆర్ఎస్ నాయకులు రియాజ్ ఆధ్వర్యంలో అందజేశారు. యువకుడి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకుల ముందస్తు అరెస్ట్

జమ్మికుంట, ప్రభాత వార్త:



సోమవారం ఛలో ప్రగతి భవన్ ముట్టడికి బయలుదేరిన డివైఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులను జమ్మికుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాము, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రత్నాకర్ మాట్లాడుతూ... అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ నూతన అభ్యర్థులకు పరీక్షల్లో ఈవెంట్స్‌లో అన్యాయం జరిగిందని తక్షణమే ఎస్ఐ కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని, 1600/800 మీటర్ల రన్నింగ్ పాసైన అభ్యర్థులందరికి మెయిన్స్ ఎగ్జామ్స్‌కి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. హైకోర్టు 7 మార్కులను కలపాలని ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని అన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో తప్పు ప్రశ్నలకు మార్కులను కలపాలని పేర్కొన్నారు. తక్షణమే ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో రాము, రత్నాకర్, శ్రావణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బల్మూరి వెంకట్

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని ఉప్పలపల్లి, ఉప్పల్, శంభునిపల్లి, కమలాపూర్, శ్రీరాములపల్లి, శనిగరం, జమ్మికుంట మండలంలోని జమ్మికుంట, ధర్మారం, అంకుశాపూర్, మడిపల్లి, ఆబాది జమ్మికుంట, మాచనపల్లి, బిజిగిరిషరీఫ్, పెద్దంపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వివిధ ప్రమాదాలలో గాయపడిన వారి కుటుంబాలను ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్‌లో జ్యోతిష్మతి విద్యార్థుల ప్రతిభ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్‌లోని జీఎంఆర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఉమెన్స్ పాలిటెక్నిక్ కళాశాలలో జనవరి 5,6 తేదిలలో జరిగిన డిస్ట్రిక్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2023 జ్యోతిష్మతి కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. ఫిజికల్ డైరెక్టర్ ఆర్. వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో వివిధ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో, టేబుల్ టెన్నిస్, చెస్, ట్రిపుల్ జంప్, షార్ట్ పుట్, 400 మీటర్ల రన్‌లో విజేతలుగా నిలిచారు. జ్యోతిష్మతి క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. ఈ సందర్భంగా జ్యోతిష్మతి కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చైర్మన్ జువ్వాడి సాగర్ రావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాస్ రావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 40 మంది విద్యార్థులు బహుమతులు అందుకోవడం కళాశాలకే గర్వకారణమని అన్నారు. గెలుపొందిన విద్యార్థులు ఫిబ్రవరి 3,4 తేదిలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

# కెసిఆర్ సేవాదల్ క్యాలెండర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.

పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ చేతుల మీదుగా కెసిఆర్ సేవా దల్ క్యాలెండర్‌ను మంథనిలోని ఆయన రాజగృహంలో ముత్తారం కెసిఆర్ సేవాదల్ మండల అధ్యక్షుడు ఎద్ల సంతోష్ సోమవారం ఆవిష్కరించారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్యాలెండర్‌లో పొందుపరుస్తూ రూపొందించడం పట్ల కెసిఆర్ సేవా దల్ నాయకులను జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు సుగుణ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్ తదితరులున్నారు.

# మన ఊరు మనబడి పనులను పరిశీలించిన మంత్రులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లాలోని సోన్ గ్రామంలో మన ఊరు మనబడిలో భాగంగా జరుగుతున్న మండల ప్రాథమిక పాఠశాల పనులను సోమవారం రోజు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విలువలతో కూడిన బోధనను అందించాలని అన్నారు. ప్రపంచంలో శరవేగంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థ పనిచేయాలని, మన ఊరు మనబడిలో భాగంగా 7 వేల కోట్ల పైచిలుకు నిధులతో 26 వేల పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు, అందులో మొదటి విడతలో 9123 పాఠశాలల్లో పనులు చేపడుతున్నట్లు



పేర్కొన్నారు. ఫర్నీచర్, లైటింగ్, రంగులు, గ్రీన్‌బోర్డులు తదితర 12 రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులపై చేస్తుంది ఖర్చు లాగా చూడడం లేదని, భవిష్యత్ తరాలకు పెట్టుబడిగా భావిస్తుందన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాలకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు పాఠశాలల బాధ్యత కూడా పంచాయతీలతే అని అన్నారు. బడిని గుడిలాగా భావించాలని, స్వచ్ఛంగా ఉంచాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్ల మాధ్యమం వల్ల సత్ఫలితాలు వస్తున్నాయని, ఆంగ్ల మాధ్యమానికి సంబంధించిన రెండు భాషల్లో పుస్తకాలు అందుబాటులో ఉంచా మన్నారు. ప్రైవేటు పాఠశాల్లాగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్, టీచర్ల సమావేశాలు నిర్వహించాలన్నారు. కరోనా వల్ల చదువుల్లో వెనుకబడ్డ విద్యార్థులకు తొలిమెట్టు కార్యక్రమం ద్వారా సులువుగా అర్థం అయ్యేలా బోధిస్తున్న ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి సదాశివపల్లిలో ఆదివారం రాత్రి ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొన్న సంఘటనలో సిల్ల శేఖర్(28)అనే యువకుడు తీవ్రగాయాలతో సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సోమవారం మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ మండలం అల్గునూర్‌కు చెందిన సిల్ల శేఖర్ ఏపీ15 బీఎన్6037 గల తన బైక్‌పై మానకొండూర్‌లోని తన అత్తవారింటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారి సదాశివపల్లిలోని రేవతి రైస్ మిల్ సమీపంలో వేములవాడ డిపోకు చెందిన టీఎస్28 టీ4535 ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యంగా నడుపుతూ బైకును ఢీకొనడంతో బైక్‌పై వెళ్తున్న శేఖర్ కింద పడి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని తీవ్రగాయాలు అయిన శేఖర్‌ను 108వాహనం ద్వారా కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం శేఖర్‌ను తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు మృతుడి తండ్రి లస్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. మృతుడు శేఖర్‌కు భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.

## బాసర సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న బండి సంజయ్ కుమారుడు

ముధోల్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ సరస్వతి అమ్మవారిని సోమవారం రోజు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమారుడు బండి షణ్ముక్ దర్శించుకున్నారు. ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుట్నాల సాయినాథ్ శాలువతో సన్మానించారు. ఇందులో బాసర బీజేపీ టౌన్ అధ్యక్షుడు జిడ్డు సుభాష్ యాదవ్, మండల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద గోదాదేవి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద మంత్రలతో స్వామి కళ్యాణం నిర్వహించారు. ఆల యంలో స్వామి వారి అభిషే కార్చనలు చేశారు. ఈ గోదాదేవి కళ్యాణ, అన్నదాతగా బోయినపెల్లి సత్యం రావు పద్మా రాణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ తోట నారా యణ, సర్పంచ్ శారదలింగారెడ్డి, ఆలయ చైర్మెన్ కటుకం రాజేష్, అర్చకులు చక్రపాణి మాధవాచార్యులు, వెంకటరమణ, సభ్యులు విఠల రవీంధర్‌రెడ్డి, బర్కం బక్కన్న వెంకటేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెప్మా లోన్ డబ్బుల రికవరీ

### ఇద్దరు నిందితుల అరెస్టు

కోరుట్ల ప్రభాతవార్త:



పట్టణంలోని మున్సిపల్ మెప్మా విభాగంలో పని చేస్తున్న ఆర్పీ ఇటీవల మహిళ సంఘానికి చెందిన రూ. 10 లక్షల లోన్ డబ్బులతో పరారు కాగా కోరుట్ల పోలీసులు ఇద్దరు నిందితును పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.7లక్షల,2 సెల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు..కోరుట్ల పోలీసు స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రాజశేఖర్‌రాజు కేసు వివరాలు వెల్లడించారు. కోరుట్ల మున్సిపల్ మెప్మా విభాగంలో పని చేస్తున్న స్వర్ణలత అనే ఆర్పీ మదీనా మహిళ పొదుపు సంఘానికి చెందిన డబ్బులు గ్రూప్ సభ్యులకు ఇవ్వకుండా పరారైంది. ఎఖీన్‌పూర్ గ్రామ శివారులో స్వర్ణలతతో పాటు కృష్ణ అనే మరో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదితా

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదితానాని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని మాదాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన భవనాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. అలాగే చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఆవిష్కరించారు. జోగిన్‌పల్లి గ్రామంలో రూ.20లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. సర్పరాజ్‌పూర్ గ్రామంలో గోదాం నిర్మాణానికి తన వంతుగా నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. గ్రామాల్లో మిగిలి ఉన్న సిసిరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, జిల్లారైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పీఏసీఎస్ చైర్మెన్ గడ్డం ఆదిరెడ్డి, ఎంపీటీసీలు చెపూరి కృష్ణారెడ్డి, నాగిరెడ్డి సుభాష్‌రెడ్డి, గడికొప్పుల మాధురిగోపాల్, సర్పంచ్ దుంపల నర్సు రాజయ్య, ఉపసర్పంచులు గడ్డం మాల్లారెడ్డి, బద్దం తిరుపతి, ఆయా గ్రామాల సర్పంచులు ఐ.మంగరాజేందర్, వి.అంజయ్య, డి. సాయమ్మ మల్లయ్య, డి.భీమారెడ్డి, గంగారాజు, ముత్తయ్య, ఎంపీటీసీలు ,పీఏసీఎస్ చైర్మెన్లు సింగిరెడ్డి నర్సారెడ్డి, బండి భూమయ్య, అయిజగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

బెజ్జూర్, ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని రంగనాయక స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాయక స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శబరిబల బయల్దేరుతున్న స్వాములకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు జాడి దిగంబర్, నాయకులు కృష్ణస్వామి, సమీర్ గుప్తా, తిరుపతి పాల్గొన్నారు.

## మంత్రుల కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు యత్నించిన ఏబీవీపీ నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం నుంచి ప్రారంభమైన రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా సోమవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రానికి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు యత్నించారు. గమనించిన జిల్లా పోలీసులు ఏబీవీపీ నాయకులను అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని, బాసర ట్రిపుల్ ఐటీలో నెలకొన్ని సమస్యలను పరిష్కరించాలని వారునినాదాలు చేశారు.

## ఈనెల 15 నుండి మైనార్టీ గురుకులంలో అడ్మిషన్‌లు ప్రారంభం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని బలగల, చింతగూడ బాలుర-1లో 5 నుండి 9వ తరగతిలో చేరేందుకు ఈనెల 15 నుండి అడ్మిషన్లు ప్రారంభించన్నుట్లు ప్రిన్సిపల్ మీర్ సుజాద్ ఆలి హష్మీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్‌ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 31 చివరి తేదని విద్యార్థులు ఆన్‌లైన్‌తో పాటు నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9885498810 ప్రిన్సిపల్ నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

# 18లోపు బాల కార్మికులను పనిలో నియమించవద్దు

**......అదనపు కలెక్టర్**

**....వలస కార్మికుల చట్టంపై పలు శాఖలతో సమావేశం**

*నల్లగొండప్రతినిధి,9జనవరి, ప్రభాతవార్త:* బాల కార్మిక చట్టంప్రకారం ఇటుక బట్టీలలో 18సంవత్సరాల లోపు కార్మికులను పనిలో నియమించవద్దని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా ఇటుకబట్టీల యజమానులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో అంతర్‌రాష్ట్ర వలస కార్మికుల చట్టంపై వివిద శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహంచారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలస కార్మికుల కుటుంబాలలో గర్భిణిలకు , 6సంవత్సరాలలోపు పిల్లలకు పోషకాహారం బట్టీలకు దగ్గర ఉన్న అంగన్వాడీ



కేంద్రాల ద్వారా అందించాలని మహిళా శధిశు సంక్షేమ అధికారిని ఆదేశించారు. పట్టణంలోని చర్లపల్లి, జికె.అన్నారం ఇటుక బట్టీలలో ఒక్కోచోట 15మంది పనిచేస్తున్నారని బట్టీల యజ మానులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసకువచ్చారు. బట్టీలలో పనిచేసే వలస జాబితా సేకరించి 15రోజులలో సమర్పించాలని కార్మిక శాఖను ఆదేశించారు. క్లస్టర్లలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి సహకారంతో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, వలస కార్మి కులకు జీరో బ్యలెన్స్ ఖాతాలు తెరవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సూచిం చారు. బాల కార్మికులను గుర్తించేందుకు ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలు కొన సాగించి గుర్తించాలని అన్నారు. ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా వలస కార్మికులకు రేషన్ పంపిణి చేసేందుకు అర్హుల జాబితా 15రోజులలో పంపించాలని సంబందిత శాఖల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమీషనర్ రాజేంద్ర ప్రసాద్, బాలల సంరక్షణ అధికారి గణేష్, మిషన్ భగీరథ ఈఈ ముజీబుద్దిన్, డిపిఓ విష్ణువర్ధన్, లీడ్ మేనేజర్ శ్రామిక్ డిపిఆర్ ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు సత్వరం పరిష్కరించాలి

**...... కలెక్టర్**

*నల్లగొండ కలెక్టరేట్,9జనవరి,ప్రభాతవార్త:* ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి అందిన ఆర్జీలు సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ అదపను కలెక్టర్ బాస్కరావుతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 42 ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. వివిద సమస్యలతో వివిద ప్రాంతాలనుండి వచ్చే ఆర్టీదారుల ఫిర్యాదులపై సంబందిత అధికారలు సానుకూలంగా స్పందించి సరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ధరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకుగల కారణాలు వివరంగా తెలుపుతూ ఆర్జిదారునికి అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి



అధికారి, గృహనిర్మాణ పిడి రాజ్‌కుమార్. బిసి సంక్షేమ శాఖ అధికారిణి పుష్పలత, ఎస్‌సి అభివృద్ధి శాఖ అధికారిణి సల్మాబాను, మనార్టీ సంక్షేమ శాఖ అధికాఇర బాలకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సుద్దాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిందే

**కలెక్టర్‌కు తరలివెళ్లిన అఖిలపక్షాల నేతలు**

*గుండాల, జనవరి 09 ప్రభాతవార్త :* గుండాల మండలం సుద్దాల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని సినీ గేయ రచయిత అవార్డుగ్రహిత సుద్దాల అశోక్‌తేజ సారద్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. సోమవారం సుద్దాల గ్రామంతోపాటు పరిసర గ్రామాల అఖిలపక్షాల నేతలు, ప్రజాప్రతినిధులు బారీ సంఖ్యలో తరలివచ్చి సుద్దాల బౌగోలిక పరిస్థితులను వివరిస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వాస్తవంగా సుద్దాల గ్రామాన్ని గుండాల మండల కేంద్రంగా ఏర్పాటుచేస్తే పరిసర గ్రామాలైన పారుపల్లి, పల్లెపాడు, తేర్యాల, అనంతారం, వెల్మజాల, సీతారాంపురం, బ్రాహ్మణపల్లి, సుద్దాల తదితర గ్రామాల ప్రజలకు ఎంతో సౌలభ్యంగా



ఉటుందని నేరుగా కలెక్టర్‌కు వివరించారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి చేరవేస్తానని కలెక్టర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బత్తిని అయిలయ్య, బత్తిని అర్జున్, సుద్దాల ప్రభాకర్‌తేజ, గూడ మదుసూదన్ గౌడ్, దంతూరి మల్లయ్య గౌడ్, గూడ ఉపెంద్ర రవీంద్రగౌడ్, బండారి సంద్యారాణి శ్రీనివాస్, సంగి బాలకృష్ణ, పాయిలి కవిత శ్రీనివాస్, సంగి అలివేలు వెంకటాద్రి, గూడ రాజబోస్, గడ్డమీది పాండరి, గోపాల్, శ్రీనివాస్, నాగేష్, కొండల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల డిమాండ్స్‌ను వెంటనే నెరవేర్చాలి

*హుజూర్‌నగర్ జనవరి 9 ప్రభాతవార్త* రైస్‌మిల్ యజమానులకు, హమాలీలకు మధ్య గతంలో కుదుర్చుకున్న ఒప్పందం పూర్తయినందున నూతన ఒప్పందం కొరకు రైస్‌మిల్ యాజమాన్యంకు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని సోమవారం హమాలీ సంఘం గౌరవఅధ ్యక్షులు మేకల నాగేశ్వరరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొలిశెట్టి నర్సింహారావు,గౌరవ అధ్యక్షులు గజ్జ ప్రభాక్ర్‌లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ పెరు గుతున్న జీవన వ్యయం ధరలకు అనుగుణంగా హమాలీల రేట్లు పెంచాలని, హమాలీ వర్కర్స్‌యూనియన్ ఐఎఫ్‌టియు డిమాండ్ చేస్తుందన్నారు. ఒప్పందం పూర్తయి 40 రోజులు గడిచిందని, వెంటనే హమాలీ



సంఘాలతో చర్చించి రేట్లు పెంచాలని అన్నారు. అంతేగాకుండా గత రేట్లపై అదనంగా 50శాతం పెంచాలని,మిరా ్యలగూడెంలో ఉన్న రేట్లను ఇక ్కడ అమలు చేయాలన్నారు. రైతులు తీసుకు వస్తున్న ధాన్యం బోరేలకు దిగుమతి, వడ్డీకోత హమా లీలకు ఇవ్వాలని, ట్రాక్టర్ల బస్తాలకు దిగుమతి మామూలు రూ.2.50లు చెల్లించాలని, మిల్లులలో ముఠామేస్త్రీ ని తీసివేస్తే రూ.6 లక్షలు ముఠామేస్త్రీకి చెల్లించాలి, రైస్‌మిల్ యజమాని ముఠాను మారిస్తే హమాలీ అసోసియేషన్ అనుమతి తీసు కోవాలన్నారు. పట్టణంలో ఇఎస్ఐ హాస్పటల్ సౌకర్యం అందుబాటులోకి వచ్చినందున వైద్యసదు పాయం నిమిత్తం ఇఎస్ఐ కార్డులను ప్రతి కార్మికునికి యజ మాన్యం ఇప్పించాలన్నారు. ఇంకా హమాలీలకు పూర్తి న్యాయం జరగాలనే డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని వారికి అంద జేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కాకి అజయ్, యూనియన్‌ప్రెసిడెంట్ పాతర బోయిన గురవయ్య, వైస్ ప్రెసిడెంట్ మన్యం పెద నాగేశ్వరరావు, వీరయ్య, చిన్న, నాగేశ్వర రావు, ప్రభాకర్, కేశవ్‌పటేల్, ముఖేష్,వినో ద్, గణేష్, లాలు తదితరులు పాల్గొనా న్నరు.

# గ్రామపంచాయితీ రికార్డులను సీజ్ చేసిన డిఎల్‌పీవో

*కోదాడ రూరల్, జనవరి 09 ప్రభాతవార్త*



మండల పరిధిలోని చిమిర్యాల గ్రామ పంచాయితీ రికార్డులను సోమవారం డిఎల్‌పివో శ్రీరాములు పరిశీలించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కొండా శైలజ గ్రామపంచాయితీ నిధుల ధుర్వినియోగానికి పాల్పడుతూ గ్రామ సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ తన విధులను సక్రమంగా నిర్వహించకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని, గ్రామపంచాయితీ ట్రాక్టర్‌ను స్వంత పనులకు వినియోగించుకోవడం, ట్యాంకర్‌ను పక్కనే పేపర్ బోరు వారికి నీరు తోలుతున్నారని ఎంపిటిసి కలకొండ సౌజన్య బాలకృష్ణ జిల్లా కలెక్టర్‌కు ఫిరా ్యధు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయితీ రికార్డులను సీజ్ చేసినట్లు తెలిపారు. రికార్డులను పరిశీలించి 20 రోజుల్లో నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, గ్రామ కార్యదర్శి కిన్నెర వీరబాబు, వార్డు సభ్యులు, గ్రామపంచాయితీ సిబ్బంది ఉన్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో కన్సోలేషన్ బహుమతిని గెలుచుకున్న లింగగిరి విద్యార్ధులు



*హుజూర్‌నగర్ జనవరి 9 ప్రభాతవార్త* జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ నల్లగొండ జిల్లా గట్టుప్పల్ నందు జరిగిన పోటీలలో మండలంలోని లింగగిరి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్ధులు కన్సొలేషన్ బహుమతిని గెలుచుకున్నారు. ఈ విద్యార్ధులకు గట్టుప్పల్ ఎస్ఐ పగిళ్ల రవికుమార్ వారి అక్కయ్య జ్ఞాపకార్ధం రూ.5 వేలు విలువ చేసే బాల్ బాడి ్మంటన్ బ్యాట్లను అందజేశారు. పాఠశాలలో విదా ్యర్ధులను ఎస్ఐ రవికుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఉపాధా ్యయులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భీమిరెడ్డి నరసింహారెడ్డి శతజయంతి

**వేడుకలకు బయలుదేరిన నాయకులు**

*అర్వపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన భీమిరెడ్డి నరసింహారెడ్డి శతజయంతి వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, ఎంపీటీసీయు కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఈదురు వీర పాపయ్య, మండల కార్యదర్శి వేముల పెద్ద నర్సయ్య, బాజా అరుణ్, పగిడిమరి రాజు, ఏసబోయిన సుదీర్ తదితరులు పాల్గొన్నారు.